TIMES OF VARTHA (13-07-24)ff_times of varha main (13-2).qxd 7/13/2024 6:35 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్దన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | శనివారం, 13 - జూలై - 2024 | సంపుటి : 16 | సంచిక : 357 | పేజీలు 08 | వెల : 6/-

హైడ్రాకు ప్రత్యేక నిధులు..

- నిర్మాణం, విధివిధానాలపై అధ్యయనం చేయండి
- విపత్తుల నుంచి ఆస్తుల సంరక్షణ వరకు బాధ్యత
- మునిసిపల్ అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ వెల్లడి
- విధివిధానాలపై అధ్యయనం చేయండి
- 2 వేల చ.కిలోమీటర్ల పరిధిలో హైడ్రా పనిచేయాలి
- విపత్తుల నుంచి ఆస్తుల సంరక్షణ వరకు బాధ్యత
- బడ్జెట్ కేటాయింపు అంశాన్నీ పరిశీలించాలి: రేవంత్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాజధాని నగర విస్తరణకు అనుగుణంగా ప్రజలకు విస్తృత సేవలందించేలా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్ (హైడ్రా) ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. విపత్తుల నిర్వహణ, ప్రభుత్వ ఆస్తుల సంరక్షణ, చెరువులు, నాలాల కబ్జాలకు అడ్డుకట్ట వేయడం, అక్రమ నిర్మాణాలను, ఆక్రమణలను తొలగించడం, నిబంధనలకు విరుద్ధంగా ఉండే ఫ్లెక్సీలు, ప్రకటనల హోర్డింగులను ఏర్పాటు చేయకుండా చూడటం, తాగునీరు, విద్యుత్తు సరఫరా వంటి అంశాల్లో హైడ్రా కీలకంగా వ్యవహరించాలన్నారు. ఇందుకు అనుగుణంగా విధులు, అధికారాలను బదలాయించాలని పురపాలక శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో హైడ్రా ఆవశ్యకత, పరిధి, పనితీరుపై సీఎం సమీక్ష నిర్వహించారు. జాతీయ విపత్తుల నిర్వహణ చట్టానికి అనుగుణంగా ఈ కొత్త వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి వ్యవస్థాగత నిర్మాణం, విధి విధానాలపై లోతైన అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, వాటర్ బోర్డు, విజిలెన్స్, ట్రాఫిక్, విద్యుత్తు, పోలీసు విభాగాలను సమన్వయం చేసుకుని సమర్థవంతమైన వ్యవస్థగా హైడ్రా మారాలని సీఎం ఆకాంక్షించారు. ప్రస్తుతం ఉన్న డిజాస్టర్ మేనేజ్‌మెంట్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలను పునర్వ్యవస్థీకరించాలని ఆదేశించారు. కొత్తగా ఏర్పడే హైడ్రాలో ఏ స్థాయి అధికారులు ఉండాలి, ఎంత మంది సిబ్బంది అవసరం, ఎన్ని విభాగాలకు డిప్యుటేషన్‌పై సిబ్బందిని తీసుకోవాలి అనే అంశాలపై స్పష్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. జీహెచ్ఎంసీతోపాటు ఔటర్ రింగ్ రోడ్డు వరకు 2వేల చదరపు కిలోమీటర్ల పరిధిలో హైడ్రా కార్యకలాపాలు నిర్వహించాల్సి ఉంటుందని, పని విభజనకు వీలుగా నగరంలో ఇప్పుడున్న జోన్ల తరహాలో భౌగోళిక పరిధిని నిర్ణయించాలని ఆదేశించారు.

హైడ్రాకు ప్రత్యేక బడ్జెట్..

హైడ్రాకు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించే అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోగా ముసాయిదా తయారు చేయాలన్నారు. హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, మునిసిపల్ విభాగాల మధ్య సమన్వయం ఉండాలని అధికారులకు స్పష్టం చేశారు. అనధికారిక హోర్డింగుల తొలగింపు, అపరాధ రుసుము వసూలు బాధ్యతలను జీహెచ్ఎంసీ నుంచి హైడ్రాకు బదలాయించాలని ఆదేశించారు. చెరువుల ఆక్రమణల విషయంలో నిబంధనలు కఠినంగా ఉండేలా అధ్యయనం చేయాలన్నారు. ఈ సమావేశంలో సీఎస్ శాంతికుమారి, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, జీహెచ్ఎంపీ ఈవీడీఎం కమిషన్ రంగనాథ్, సీఎంవో ముఖ్యకార్యదర్శి శేషాద్రి, సీఎంవో ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, పురపాలక శాఖ అధికారులు పాల్గొన్నారు.

రాహుల్.. దమ్ముంటే ఓయూకు రా

- గాంధీభవన్, తెలంగాణ భవన్‌ల మధ్య తేడా లేదు
- రాష్ట్రాన్ని దోచి ఢిల్లీకి సూట్‌కేసులు పంపుతున్నారు
- సీఎం రేవంత్‌పై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, సంజయ్
- బీజేపీ అధికారంలోకి వస్తే కార్యకర్తే సీఎం: ప్రధాన్
- ఇంజనీరింగ్, వైద్య కళాశాలల నుంచీ
- ట్రిపుల్ ఆర్ ట్యాక్స్.. అందుకే అధిక ఫీజులు: ఈటల

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో నిస్సిగ్గుగా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని సీఎం రేవంత్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. ముఖ్యమంత్రి రాజ్యాంగాన్ని నడిరోడ్డుపై అవహేళన చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రధానంగా ఫిరాయింపులను ప్రోత్సహించడం, రాష్ట్రాన్ని దోపిడీ చేసి ఢిల్లీకి సూట్‌కేసులు పంపించడం మాత్రమే జరుగుతున్నాయని చెప్పారు. పార్టీ ఫిరాయించినవారిని అనర్హులుగా ప్రకటించాలంటూ ఎన్నికల ముందు న్యాయ్‌పత్ర్‌లో పేర్కొన్న కాంగ్రెస్, ఇప్పుడు ఫిరాయింపులను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. ఈ విషయంలో బీఆర్ఎస్ కంటే తామేం తక్కువ కాదన్నట్లుగా సీఎం వ్యవహరిస్తున్నారని కిషన్‌రెడ్డి దుయ్యబట్టారు. అప్పులు చేయడం, భూములు, మద్యం అమ్మకాలతోనే రాష్ట్ర ప్రభుత్వం నెట్టుకొస్తోందని విమర్శించారు. బెల్టు షాపులను ఎత్తివేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన రేవంత్‌రెడ్డి.. అధికారంలోకి వచ్చాక వాటి సంఖ్య పెంచేశారని ఆరోపించారు. శుక్రవారం శంషాబాద్‌లో కిషన్‌రెడ్డి అధ్యక్షతన బీజేపీ రాష్ట్రస్థాయి విస్తృత కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హాజరయ్యారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర పదాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, భవిష్యత్తు కార్యాచరణ, స్థానిక సంస్థల ఎన్నికలపై ఈ సమావేశంలో చర్చించారు. బీజేపీ సభ్యత్వం, సంస్థాగత ఎన్నికలు, లోక్‌సభ ఎన్నికల ఫలితాలపైనా చర్చ జరిగింది. సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో విచిత్ర రాజకీయ పరిస్థితి కొనసాగుతోందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని.. ఆ రెండు పార్టీల డీఎన్ఏ ఒక్కటేనని, కవలపిల్లలని వ్యాఖ్యానించారు. గాంధీభవన్, తెలంగాణ భవన్ మధ్య తేడా లేదన్నారు. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నాడు కేసీఆర్ కూటమి పార్టీలకు నిధులు పంపిస్తే, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఢిల్లీకి సూట్‌కేసులు పంపిస్తోందని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎసలో చేరితే, ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెసలో చేరుతున్నారని చెప్పారు. నిండు సభలో 'జైపాలస్తీనా' అని నినాదం చేసిన ఒవైసీకి కొమ్ముకాస్తున్నందుకు కాంగ్రెస్, బీఆర్ఎసలకు సిగ్గుండాలన్నారు. తాము రాష్ట్రంలో ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోబోమని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెసకు బీజేపీయే ప్రత్యామ్నాయం అని ప్రజలు తీర్పు ఇచ్చారని తెలిపారు. త్వరలో సభ్యత్వ నమోదుకు సిద్ధం కావాలని కిషన్‌రెడ్డి పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు.

దమ్ముంటే భద్రత లేకుండా ఓయూకి వెళ్లండి..

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నిరుద్యోగం అంటువ్యాధిలా వ్యాపిస్తోందని ఆరోపించిన కాంగ్రెస్ నేత రాహుల్, దమ్ముంటే ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ)కి భద్రత లేకుండా వెళ్లాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సంజయ్ సవాల్ చేశారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆరే తన ఎమ్మెల్యేలను కాంగ్రెసలోకి పంపిస్తున్నారని వ్యాఖ్యానించారు. బీజేపీ అధికారంలోకి వస్తే తమకు పుట్టగతులు ఉండవని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు గుర్తించారని.. అందుకే కేసీఆర్ తన ఎమ్మెల్యేలను కాంగ్రెసలోకి పంపిస్తున్నారని చెప్పారు. కేంద్రంలో వరసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన ప్రధాని మోదీని అభినందిస్తూ, లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని 8 స్థానాల్లో గెలిపించినందుకు రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ సంజయ్ 'సెల్యూట్ తెలంగాణ' తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. 'మీరు కష్టపడి మమ్మల్ని గెలిపించారు. ఇక మిమ్మల్ని ప్రజాప్రతినిధులుగా చేయడమే మా లక్ష్యం' అని పార్టీ నాయకులనుద్దేశించి సంజయ్ వ్యాఖ్యానించడంతో సభలో హర్షధ్వానాలు చేశారు. ఈ తీర్మానాన్ని మహబూబ్‌నగర్ ఎంపీ, పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ బలపరిచారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అనతికాలంలోనే నిరుద్యోగ యువత విశ్వాసాన్ని కోల్పోయిందని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కాంట్రాక్టర్లు, సర్పంచులు చేసిన పనులకు బిల్లులు రావడం లేదని.. సీఎం, ఆర్థిక మంత్రి చెబితేనే బిల్లులు ఇస్తామని అధికారులు అంటున్నారని తెలిపారు. 8 శాతం డబ్బులు ముందు ఇస్తేనే బిల్లులు మంజూరు చేస్తున్నారనిచెప్పారు. ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల నుంచి ట్రిపుల్ ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. అందుకే కాలేజీలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే సామాన్య కార్యకర్త సీఎం అవుతారని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. వచ్చే ఎన్నికల తర్వాత తెలంగాణలో బీజేపీ ముఖ్యమంత్రి ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ మూడు నుంచి రెండో స్థానానికి చేరిందని, ఇక నంబర్ వన్ స్థానమే లక్ష్యమని చెప్పారు. పార్టీ నాయకులంతా కష్టపడి 2028లో రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. 35 వేల పోలింగ్ బూత్‌లను పటిష్ఠం చేయాలని, యువతను పార్టీలో చేర్పించాలని సూచించారు. పార్టీలో పాత, కొత్త లేదని.. ఎంపీ ఈటల రాజేందర్ పాత నేత అయిపోయారని వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా కాంగ్రెసకు 13 రాష్ట్రాల్లో ఒక్క ఎంపీ కూడా లేరన్నారు. మిత్రపక్షాలు దూరమైతే కాంగ్రెసకు 50 సీట్లు కూడా వచ్చేవి కాదని చెప్పారు.

జూన్ 25వ తేదీ రాజ్యాంగ హత్యాదినం

న్యూఢిల్లీ: ఇకపై ప్రతి ఏటా జూన్ 25వ తే దీని ' రాజ్యాంగ హత్యా దినంగా స్మరించుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిం ది. 1975 జూన్ 25వ తేదీన అప్పటి ప్ర ధాని ఇందిరా గాంధీ దేశంలో ఎమర్జెన్సీవిధించారు. ఈ క్రమంలో ప్రజాస్వామ్యం గొంతుక నులిమివేత జరిగిందని, అప్పటి పరిణామాలలో పలు విధాలుగా బాధలు అనుభవించిన వారు, కటకటాల పాలయి న వారిని స్మరించుకునేందుక ఈ రోజును ప్రత్యేకంగా నిర్దేశించుకోవడం జరిగిందని ,దేశంలో అమానుష ఘట్టానికి దారితీసిన రోజును ప్రత్యేకంగా నిర్వహించుకుంటామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఎక్స్ సామాజిక మాధ్యమంగా తెలిపారు. 25 జూన్‌ను సంవిధాన్ హత్యా దివస్‌గా ఖరా రు చేస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ వెలువరించింది. ఎమర్జెన్సీ విధించిన రోజును గు ర్తు తెచ్చుకోవల్సి ఉంటుంది. ఇది దేశ ప్రజలకు చేదు అనుభవం మిగిల్చింది. చీకటి అధ్యాయం అయిందని, వ్యక్తిగత స్వేచ్ఛ అణిచివేత హననం ఆరని జ్వాలగా ఉందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ అనేది ఇ ప్పుడు ప్రతి భారతీయుడి మదిలో మెదలుతోందని పేర్కొన్నారు. అందుకే ప్రతి ఏటా ఎమర్జెన్సి బాధలను స్మరించుకునే ఈ రో జును ఖరారు చేసుకుంటున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ఈ గె జిట్ వెలువరించింది. అప్పటి ప్రధాని ఇం దిరా గాంధీ తమ నియంతృత్వ వైఖరితో దేశంలో తన అరాచాకానికి నాందీ పలికారని, అప్పటి ఎమర్జెన్సీని నిరసించడం అ ందరి కర్తవ్యమని ఈ క్రమంలోనే ప్రధాని మోడీ ఆలోచనల మేరకు కేంద్ర ప్రభుత్వం ఈ దినం ప్రకటించిందని అమిత్ షా తమ

ప్రకటనలో తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు పాటుపడి, తమ జీవితాలను కూడా పెట్టిన వారిని తల్చుకోవడం మన అందరి కర్తవ్యం అని , అప్పటివారిని అందరిని స్మరించుకుని గౌరవించడం కీలకమని భావించి ఈ దివస్‌ను ఖరారు చేసుకున్నట్లు అమిత్ షా తెలిపారు. అణచివేతల ప్రభుత్వం చేతిలో అనేక రకాల చిత్రహింసలను భరించి దేశ ప్రజాస్వామిక ప్రక్రియను నిలబెట్టేందుకు అవసరమైన విధంగా ముందకు సాగిన వారిని వారి త్యాగాలను ప్రతి ఏటా స్మరించుకోవల్సి ఉంటుందని వివరించారు.

చీకటి రోజులను గుర్తు చేస్తుంది : మోడీ

నాటి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అణగదొక్కి తన పాలనను ఏ విధంగా సాగించిందనేది చరిత్రలో నిలబడటానికి వీలుగా ఈ రాజ్యాంగ హత్యా దినం నిర్వహణను పాఇంచేందుకు నిర్ణయించినట్లు ప్రధాని మోడీ తెలిపారు. అర్ధరాత్రి వేళలో ప్రధాని ఇందిర గాంధీ వెలువరించిన ప్రకటనతో దేశ చరిత్రలో చీకటి అధ్యాయం నిలిచిందని, ఇక ముందు ఇటువంటి ఘట్టాలు తలెత్తకుండా జాతిని అప్రమత్తం చేసేందుకు ఎమర్జెన్సీ దేను ప్రజలకు తెలియచేసేందుకు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ప్రధాని మోడీ ఎక్స్ సామాజిక వేదికగా తెలిపారు. కేంద్ర హోం మంత్రిత్వశాఖ వెలువరించిన గెజిట్‌ను కూడా జతపర్చారు. ప్రజాస్వామ్య పరిరక్షకుల సేవలను గుర్తుపెట్టుకునేందుకు ఇదో వేదికఅవుతుంది. మనందరిని రాజ్యాంగ పరిరక్షణకు సంఘటితం చేస్తుందని వ్యాఖ్యానించారు.

కారు దిగిన మరో ఎంఎల్ఎ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సిఎం రేవంత్ రెడ్డి నివాసంలో రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం సాయంత్రం ప్రకాష్ గౌడ్ తన అనుచరులతో పాటు మునిసిపల్ చైర్మన్, కార్పొరేట్లర్లు, ఎంపిపిలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు రోహిన్ రెడ్డిలు పాల్గొన్నారు. ఇప్పటివరకు 8మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పలువురు బిఆర్ఎస్ నేతలు ఆ పార్టీని వీడారు. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, దానం నాగేందర్, కాలె యాదయ్య, తెల్లం వెంకట్రావు, డాక్టర్ సంజయ్ కుమార్, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిలు ఇప్పటికే పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. వీరితో పాటు మాజీ ఎంపిలు రంజిత్ రెడ్డి, పసునూరి దయాకర్ వంటి వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో జడ్పీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్‌లు కాంగ్రెస్ వశమయ్యాయి. జిల్లా స్థాయి నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. నేడు లేదా మరో నలుగురు ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉందని పిసిసి వర్గాలు వెల్లడించాయి.

మిగతా 8లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 13-07-2024

బాధ్యతగా మొక్కల పెంపకం చేపట్టాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని బాధ్యతగా భావించి, మొక్కలు పెంచాలని పట్టణం లోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాల ప్రిన్సిపల్ జయకృష్ణారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో సింగరేణి నర్సరీ సహకారంతో 100 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జయకృష్ణారెడ్డి మాట్లాడుతూ, పాఠశాలలో 6వ తరగతిలో నూతనంగా ప్రవేశం పొందిన వందమంది విద్యార్థులకు నాటిన మొక్కలను దత్తత ఇవ్వడం జరిగిందని, వారు ప్రతిరోజు మొక్కలకు నీరు పోస్తూ, వాటిని కాపాడే బాధ్యత తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గ్రీనరీ ఇంచార్జ్ విఠల్, అమీర్ పాషా, శేఖర్, పిడి చిన్నక్క, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చిన్ననాటి స్నేహితుడికి అండగా నిలిచిన స్నేహితులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై, ఇబ్బందుల్లో ఉన్న స్నేహితునికి అతని చిన్ననాటి స్నేహితులు ఆర్థిక సహాయం అందించి, అండగా నిలిచారు. ఏరియాలోని సింగరేణి ఎస్ అండ్ పిసి విభాగంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తూ, పట్టణంలోని మొదటి జోన్ లో నివాసం ఉంటున్న తోట తిరుపతి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై, తీవ్ర గాయాల పాలు కాగా, తిరుపతి తో పాటు చదువుకున్న పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల 1996-97 పదవ తరగతి బ్యాచ్ ఇంగ్లీష్ మీడియం స్నేహితులు శుక్రవారం తిరుపతి నివాసంలో అతనిని పరామర్శించి, 45 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి స్నేహితులు మాట్లాడుతూ, పాఠశాల నుంచి ప్రస్థానం మొదలు పెట్టిన స్నేహితులందరం ఇప్పటికీ కలిసే ఉంటున్నామని, మిత్రులు ఎవరికి ఎలాంటి కష్టం వచ్చినా, తామందరం అండగా ఉంటూ, ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు దుస అనిల్, తావుటం శ్రీనివాస్, దాసారపు రాజేంద్రప్రసాద్, పుప్పాల తిరుపతి, పళ్లెం బద్రి, వి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో కరువైన రక్షణ, స్వేచ్ఛ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు రక్షణ, స్వేచ్ఛ కరువైందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆరోపించారు. జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని పార్టీ కార్యాలయం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గతంలో నాలుగు చోట్ల ఒకేరోజు బహిరంగ హత్యలు జరిగాయని గుర్తు చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగులు సామరస్యంగా నిరసన తెలుపుతుంటే ఆ వార్త సేకరణకు వెళ్లిన జర్నలిస్టులపై అధికారం చేతులో ఉందన్న అహంకారంతో వారిపై పోలీసులతో పాశవికంగా దాడి చేయించారని, ఇది హేయమైన చర్య అని తెలిపారు. అదేవిధంగా సిద్దిపేటలో లాయర్ పై దాడి చేయడం జరిగిందని, ఈ విధంగా వెలుగులోకి రాని సంఘటనలు ఇంకెన్నో ఉన్నాయన్నారు. నిరుద్యోగులు, జర్నలిస్టులు, లాయర్లు, అన్ని వర్గాల ప్రజలు మార్పు రావాలని కోరి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో లాఠీ చార్జీలు, దాడులు, ఆత్మహత్యలు అధికమయ్యాయని ఆరోపించారు. ప్రజల భావ స్వేచ్ఛ, వాక్ స్వేచ్ఛకు భంగం వాటిల్లిందని, నిర్బంధం పెరిగిందని విమర్శించారు. ఇలాంటి ఒంటెద్దు పోకడలతోనే గత ప్రభుత్వాలు కూలిపోయాయని, పదేళ్లు ప్రతిపక్ష పాత్ర పోషించి, అధికారం రాగానే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం కాంగ్రెస్ పార్టీకి తగదని తెలిపారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిన ప్రభుత్వాలు కూలిపోయాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బేషరతుగా, బహిరంగంగా నిరుద్యోగులకు, జర్నలిస్టులకు, లాయర్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆరెపల్లి రమేష్, సతీష్, సురేష్, చరణ్, మహేష్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

వృత్తి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో టైలరింగ్,ఫ్యాషన్ డిజైనింగ్,బ్యూటిషన్,మగ్గం వర్క్, డిసిఏ కంప్యూటర్ కోర్స్,స్పోకెన్ ఇంగ్లీష్ వృత్తి శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని,ఈ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ శిక్షణ తరగతులు మూడు నెలలపాటు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.సింగరేణి ఉద్యోగి భార్య,వారి పిల్లలు,మాజీ ఉద్యోగి భార్య,వారి పిల్లలు,భూ నిర్వాసితులు,ఏరియాలోని కేకే ఓసిపి,ఆర్కె పి ఓసిపి,శ్రావణ్ పల్లి ఓసిపి ప్రాజెక్టుల చుట్టుపక్కల గ్రామాల మహిళలు దరఖాస్తు చేసు కోవాలని సూచించారు.దరఖాస్తులను జూలై 13 నుండి 22 వరకు ఏరియా జిఎం పర్సనల్ విభాగంలో,సింగరేణి సేవా సమితిలో లభించడం తెలిపారు.మరిన్ని వివరాలకు సెల్ నెంబర్లు 7032878575,9703279787లను సంప్రదించగలరని సూచించారు.

సింగరేణికే బొగ్గు గనులు కేటాయించాలి

ముగిసిన రిలే నిరాహారదీక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం తన మొండి వైఖరిని విడిచిపెట్టి, సింగరేణి పరిధిలోని బొగ్గు క్షేత్రాలను సింగరేణికే కేటాయించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) కేంద్ర కమిటీ కార్యదర్శి ఎండి అక్బర్ అలీ, ఏరియా బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాథని సుదర్శన్ లు డిమాండ్ చేశారు. ఈమేరకు జులై 8 నుండి శుక్రవారం సింగరేణిలోని అన్ని జీఎం కార్యాలయాల ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం ముగియడంతో చివరి రోజు ఏరియా జిఎం కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు ముగిస్తూ, ఏరియా జిఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం ఏరియా జిఎం ఏ మనోహర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర కొంగుబంగారమై ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాదిమందికి ఉ

పాధి కల్పిస్తున్న సింగరేణిని ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత సింగరేణి కార్మికులు, రాష్ట్ర ప్రజలపై ఉందని తెలిపారు.సింగరేణి పరిధిలోని బొగ్గు క్షేత్రాలను వేల వేయకుండా,సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేటుపరం చేయాలని కుట్ర చేస్తుందని, అదే గనుక జరిగితే దేశ, రాష్ట్ర ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు.సింగరేణి లాంటి ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ పరమైతే రాష్ట్ర ప్రజలు అందరూ రాబోయే రోజుల్లో కూలీలుగా మారి,బతకాల్సి వస్తుందన్నారు. తెలంగాణ కొంగుబంగారమైన తల్లి లాంటి సింగరేణిని నమ్ముకుని ప్రత్యక్షంగా కొన్ని వేల మంది సింగరేణి ఉద్యోగులు,పరోక్షంగా కొన్ని లక్షల మంది సామాన్య ప్రజలు బ్రతుకుతున్న విషయం అందరికి తెలిసిందేనని,అలాంటి సింగరేణికి రావాల్సిన బొగ్గు గనులను వేలంపాట ద్వారా ప్రైవేట్ వ్యక్తులు కట్టబెడితే రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడి, నిరుద్యోగం మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. సింగరేణికి నూతన బొగ్గు గనులను సాధించేందుకు యూనియన్ ఆధ్వర్యంలో అన్ని కార్మిక సంఘాలను ఐక్యం చేసి, పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు ఇప్పకాయల లింగయ్య, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం,సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య,డి మనోహర్,మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ గోపతి సత్యనారాయణ, బ్రాంచ్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకుడు జెట్టి మల్లయ్య,అన్ని గనుల,విభాగాల పిట్ కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, మహిళ తదితరులు పాల్గొన్నారు.

త్రినిటి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా పసుపు దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని త్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆనందానికి,శక్తికి, సృజనాత్మకతకి ప్రతీక అయిన పసుపు రంగుని విద్యార్థినీ విద్యార్థులకు తెలుపుటకై పసుపు దినోత్సవమును శుక్రవారం ఘనంగా నిర్వహించారు. త్రినిటీ విద్యాసంస్థల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ వి.మంజుల మాట్లాడుతూ పసుపు రంగు యొక్క విశిష్టతను తెలుపుతూ పసుపుని మనం వంటింట్లో రంగుల కాకుండా ఆహార పదార్థాల నిల్వకు, రుచికి వాడతారని జంతువులకు కానీ మానవాళికి కానీ గాయాలు తగిలిన ఎడల యాంటీసెప్టిక్ గా వాటిపై పూత పూస్తారని ఈ సాంప్రదాయం (సనాతన సాంప్రదాయం) భారతదేశంలో తరతరాలుగా వస్తుందని ఆధునిక యుగంలో కూడా డెర్మటాలజీకి సంబంధించిన ఆయింట్మెంట్లలో వాడుతున్నారని ఫుడ్ ప్రాసెసింగ్, ఫ్రీజర్వేటర్ గా వాడుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూకేజీ పిల్లలకు ఆషాడ మాసం సందర్భంగా గోరింటాకు మహోత్సవం జరిపారు.గోరింటాకు ఆషాడ మాసంలోనే పెట్టుకోవడానికి కారణాలు వివరిస్తూ చేతులకు కాళ్లకు అందంతో పాటు ఆషాడ మాసంలో జరిగే వ్యవసాయ పనులు మట్టిలో చేస్తారు.కాబట్టి కీటకాలు ఎర్ర రంగుకు భయపడి పారిపోతాయని, కావున అందరు గోరింటాకు పెట్టుకోవాలని సూచించారు.పసుపు రంగులో ఉన్న బెలూన్స్,అరటి,మామిడి,జామ,నిమ్మ బత్తాయి,పైనాపిల్, మంచి గుమ్మడి పండ్లను,పప్పు ధాన్యాలను,పసుపు రంగు వంటకాలను ప్రదర్శిస్తూ విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయులు వాటి

యొక్క ప్రశస్తతను వివరించారు.ఈ కార్యక్రమంలో త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కే వి బి కృష్ణారావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సమన్వయ కర్తలు మాలిక్,శివరాణి,నీరజ,స్వప్న,అనూష,లక్ష్మి ప్రియ,జ్యోతి,సింధు,ఉమామహేశ్వరి, హారిక, శిరీష మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మెదక్ గురుకుల పాఠశాలలో ఖాళీల భర్తీకి దరఖాస్తులకూ ఆహ్వానం

ప్రిన్సిపల్ పర్వత వర్ధిని

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ పట్టణంలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలలో 6, 7, 8 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కొరకు ఈ నెల 22న ఉదయం 11 గంటలకు అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పర్వత వర్ధిని తెలిపారు. 6వ తరగతిలో 17, ఏడవ తరగతిలో 4(అర్బన్ - 2,ఎస్ సి -2) ఎనిమిది తరగతిలో 6 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆసక్తి గల విద్యార్థినులు ఈనెల 20 తేదీలోగా పాఠశాలలో దరఖాస్తుల చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుతో పాటు చదివిన లేదా చదువుతున్నా తరగతి బోనఫైడ్, పాస్ పోర్ట్ సైజు ఫోటో జత చేసి అందజేయాలన్నారు అర్హత పరీక్ష రాసిన విద్యార్థినులను మెరిట్ ఆధారంగా ఎంపిక చేసి, సీట్లు కేటాయిస్తామని ఆమె వెల్లడించారు.

ఎలుకల వల్ల విద్యార్థినులకు ఇబ్బందులు

వెంటనే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల రామాయంపేటలో తొమ్మిదవ తరగతి ' బి' సెక్షన్ వి ద్యార్థినులు తొమ్మిది మందికి ఎలుకలు వల్ల అసౌకర్యం కలిగినందున వారిని ఆసుపత్రికి తరలించి తగిన వైద్యం అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు నిన్న పాఠశాలను తహసీల్దార్ మరియు ఆర్ సి ఓ సందర్శించి అన్ని రకాల చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు పరిసర ప్రాంతాలను శుభ్రంచేసి కిటికీలకు దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మలను నరికించడం జరిగింది. అలాగే ఎలుకలు లోపలికి రాకుండా గుమ్మానికి ఉన్న రంధ్రాలను సిమెంట్తో మూసివేయడం, ఎలుకల బోనులని ప్యాడ్లను ఏర్పాటు చేయడం జరిగింది.అదేవిధంగా విద్యార్థినిలు వేరే గదిలో నిద్రించడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు మరియు 9వతరగతి 'బి' సెక్షన్ ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీస్ జరి చేయడం జరిగింది. మరియు ప్రధానోపాధ్యాయురాలు అనారోగ్యంతో ఉండడం వల్ల వారికి వైద్య సెలవులు మంజూరు చేసి ప్రధానోపాధ్యా యుల బాధ్యతలు ఎం. పద్మ (భౌతిక శాస్త్రం) గారికి బదలాయింపు చేయడం జరిగింది.ఇలాంటివి పునరావృతం కాకుండా మండల స్పెషల్ ఆఫీసర్ ను అన్నీరెసిడెంషియల్ ఇన్స్టిట్యూషన్ ని వాళ్ళ ఫీల్డ్ విజిట్స్ లో భాగంగా ఆకస్మిక తనిఖీలు చేయమని ఆదేశించడం జరిగింది.

భద్రత సూత్రాలను పాటిస్తూ విధులు నిర్వహించాలి

మైనింగ్ డిఎంఎస్ ఎన్ నాగేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి కార్మికులు పని ప్రదేశాలలో సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ లను అనుసరించి, గనులు, విభాగాల వారీగా భద్రత సూత్రాలు పాటిస్తూ, విధులు నిర్వహించాలని హైదరాబాద్ రీజియన్ 2, మైనింగ్ డిఎంఎస్ ఎన్ నాగేశ్వరరావు సూచించారు. శుక్రవారం ఏరియా జిఎం ఏ మనోహర్ అధ్యక్షతన సింగరేణి వ్యాప్తంగా సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ ఆవశ్యకత, అమలుపరచడం, కార్మిక సంఘాల పాత్ర అనే అంశంపై కార్పొరేట్ అంతర్గత భద్రత విభాగం ఆధ్వర్యంలో ఏరియాలోని ఎల్లందు క్లబ్లో బెల్లంపల్లి రీజియన్ పరిధిలోని మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియాలా జిఎం లకు, ఏరియా సేఫ్టీ అధికారులకు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులకు, రీజియన్ లోని అన్ని గనుల, విభాగాల పిట్ కార్యదర్శులకు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ లకు ఒక్క రోజు వర్క్ షాప్ నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంత్ ముందుగా ప్రమాదంలో మరణించిన ఉద్యోగులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించి అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డి ఎం ఎస్ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలో మన రక్షణ మన బాధ్యత అని, మనతో పాటు మన తోటి కార్మికులకు సైతం రక్షణ పై అవగాహన కల్పించాలని ఉద్దేశ్యంతో సింగరేణి వ్యాప్తంగా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అవశ్యకత, దాన్ని అమలుపరచడంలో ట్రేడ్ యూనియన్ పాత్ర అనే అంశంపై కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ సేఫ్టీ జిఎం కే గురువయ్య, శ్రీరాంపూర్ ఏరియా జిఎం సంజీవ్ రెడ్డి, బెల్లంపల్లి ఏరియా జిఎం రవిప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు బి మొగిలి, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కె బాజీ సైదా, మందమర్రి ఏరియా సిఎంఓఏఐ అధ్యక్షుడు రమేష్, శ్రీరాంపూర్ ఏరియా సిఎంఓఏఐ అధ్యక్షుడు ఎంవిఎన్ చంద్రశేఖర్, బెల్లంపల్లి ఏరియా సిఎంఓఏఐ అధ్యక్షుడు మధుసూదన్, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం రఘుకుమార్, ఆర్జి 2 రీజియన్ సేఫ్టీ జిఎం కేహెచ్ఎన్ గుప్తా, ఏరియా రక్షణ అధికారి రవీందర్, ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, అన్ని ఏరియాల రక్షణ అధికారులు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు, అన్ని గనుల, విభాగాల పిట్ కార్యదర్శులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, సేఫ్టీ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 13-07-2024

ఫోటో, వీడియో గ్రాఫర్లకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జిల్లాలోని ఫోటో, వీడియో గ్రాఫర్లకు ప్రత్యేకంగా గుర్తింపు ఉందని, ఎటువంటి కష్టం వచ్చినా వారు ఒకరికి ఒకరు తోడుగా ఉండాలని, ఫోటో,వీడియో గ్రాఫర్లకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటూ,వారికి సాయం చేయడానికి ముందుంటుందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ , చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, తాజా మాజీ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి లు తెలిపారు. పట్టణంలోని ఫోటో భవన్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు అసోసియేషన్ ఫోటో,వీడియో గ్రాఫర్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు పసుల వెంకటస్వామి ఆధ్వర్యంలో ఘనంగా ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ముందుగా ఫోటోగ్రఫీ పితా మహుడైన లూయిస్ డాగురె చిత్రపటానికి పూల మాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేసి, వేడుకలు ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టి, ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు పసుల వెంకటస్వామి మాట్లాడుతూ,జిల్లాలోనే మొట్టమొదటి ఫోటో భవన్ ఏర్పాటు చేసుకొని, సంవత్సరం పూర్తయిన సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వ హించుకోవడం ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లాలోని ఫోటో, వీడియో గ్రాఫర్స్ నాయకులను అసోసియేషన్ జిల్లా, మండల సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, సోత్కు సుదర్శన్, పైడిమల్ల నర్సింగ్, దుర్గం నరేష్ నేత, ప్రభాకర్, చోటు, జావిద్ ఖాన్, రాయబారపు కిరణ్, కనకయ్య, అసోసియేషన్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్, కోశాధికారి బద్రి సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్లకొండ కనకయ్య గౌడ్, రాష్ట్ర కార్యదర్శి అప్పాస్ రాము, జిల్లా అధ్యక్షులు నల్ల సతీష్, శ్రీపతి రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ పోతరవేని తిరుపతి, కార్యదర్శి పసుల రవి కృష్ణ , ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రమేష్, ఆర్ సుజిత్, నక్క పవన్, అనిరుద్ రెడ్డి, ప్రచార కార్యదర్శులు జూపాక సది, కందుకూరి శ్రీకాంత్,కేశవేని హరికృష్ణ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

బోర్లం ప్రాథమిక పాఠశాలలో వీడుకోలు సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లమ్ ప్రాథమిక పాఠశాలో శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పదోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రజనీకాంత్, స్వప్న లకు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. అంకితభావంతో పని చేసిన ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు.బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి, బాగా చదువుకోవాలని, ఇంటివద్ద ఉపాధ్యాయులు బోధించిన అంశాలను చదువుకొని మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంకడోత్ గోపి, ఎస్సీ, ఎస్టీ, ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి అయ్యల సంతోష్, ఉపాధ్యాయిని చైతన్య, మౌనిక , విద్యార్థులు, పాల్గొన్నారు.

హనుమాజీపేట్ పీహెచ్ సీని సందర్శించిన మండల ప్రత్యేక అధికారి

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం హనుమాజిపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పిహెచ్సి ని శుక్రవారం మండల ప్రత్యేక అధికారి ప్రత్యేకంగా సందర్శించి ఆస్పత్రి రికార్డులను, ల్యాబ్ టెస్టులను సూక్ష్మంగా పరిశీలించారు. అనంతరం హనుమాజీపేట్, కోనాపూర్ గ్రామా లను వైద్య సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీలు శుభ్రంగా ఉండాలని ,ఇళ్లలోని కుండులలో ఎక్కువ రోజులు నీళ్లు నిల్వ ఉంచారాదని ,ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని ప్రజలను సూచించారు. గ్రామపంచాయతీ, ఆరోగ్య సిబ్బంది గ్రామాలలో నిరంతరం ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారితో పాటు మండల అభివృద్ధి అధికారి సత్యనారాయణ రెడ్డి ,ఆరోగ్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారానికి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

రాష్ట్ర ఎస్సీ సెల్ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రీతం ప్రమాణ స్వీకారానికి మండలానికి చెందిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు పెద్ద ఎత్తున హైదరాబాద్ తరలి వెళ్లారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రణాళిక కమిటీ అధ్యక్షులు బైండ్ల దశరథం ఆధ్వర్యంలో పలు వాహనాలలో తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజు, మండల పార్టీ అధ్యక్షులు జీవన్, సీనియర్ నాయకులు రామచంద్రం, కిరణ్ కుమార్, బాబు ఉన్నారు.

మృతుడి అవయవాలు దానం

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతిచెందిన ఓ యువకుడు అవయవాలు దానం చేశారు.పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన మెట్టు ప్రవీణ్ నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయ పడ్డారు ఆయనను చికిత్స నిమిత్తం హైదరా బాదులోని నారాయణ హృదయాలయ ఆస్పత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు ఆయన అవయవ దానంతో ఇంకా కొంతమంది మిత్రులకు ప్రాణం పోశారు.కుటుంబ సభ్యుల అను మతితో వైద్యులు అవయవాలను తీసుకున్నారు.

విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి

జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వసతులను పరిశీలించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వసతులను జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు శుక్రవారం నాడు పరిశీలించడం జరిగింది. మొదటిగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు,అనంతరం డిజిటల్ క్లాస్ రూం ను పరిశీలించి అనంతరం ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులతో మాట్లాడి స్కూల్ కు కావలసిన వసతులను అడిగి తెలుసుకున్నారు సాధ్యమైనంతవరకు పరిష్కారానికి కృషి చేస్తా అని అన్నారు,అనంతరం విద్యార్థులతో మాట్లడి విద్యార్థుల సమస్యలు ఏమైన ఉన్నాయ అని అడిగి తెలుసుకున్నారు అనంతరం మధ్యన భోజనశాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాలు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు హాజరైనారు.

నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ఎంపీ నిధులతో మరింత అభివృద్ధి

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

నియోజకవర్గ ప్రజల రక్షణ, సౌకర్యాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి లు తెలిపారు. శుక్రవారం వారు జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ముందుగా మందమర్రి పట్టణంలో 22.90 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జిని వారు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డ వంశీకృష్ణ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి అవసరమైన ఎంపీ నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. పట్టణంలో రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రారంభం కావడంతో ప్రజల బాధలు తీరుతాయని, త్వరలోనే క్యాతనపల్లి రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు సైతం పూర్తి చేసి, దానిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తానన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ,పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సహకారంతో ఎంపీ నిధులను తీసుకువచ్చి,నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిని ప్రారంభించడం సంతోషంగా ఉందని,త్వరలోనే బ్రిడ్జిపై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని, దీనితో ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీటి కొరకు రెండు కోట్ల రూపాయల నిధులు కేటాయించామని, త్వరలోనే మరో నాలుగు కోట్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పట్టణంలోని వార్డులలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి 78 లక్షల నిధులు కేటాయించామన్నారు. ఇంటర్ కనెక్టివిటీ రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీటి సమస్యలు ఏడాదిలోపు తీరుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నియోజకవర్గం లోని జైపూర్ లో 29 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసి, భీమారంలో ముదిరాజ్ భవన్ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం చెన్నూరు పట్టణంలోని 5వ వార్డులో నూతనంగా నిర్మించిన 33/11 కెవి విద్యుత్ సబ్స్టేషన్ ను ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి, కంట్రోల్ రూమ్ ప్రారంభించి, స్విచ్ ఆన్ చేసి, విద్యుత్ సరఫరా ప్రారంభించారు. అనంతరం సబ్ స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం నక్కలపల్లి గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖ కార్యాలయం ముందు బార్ రెస్టారెంట్ అసోసియేషన్ ప్రతినిధుల ఆందోళన

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్ర బార్, రెస్టారెంట్ అసోసియేషన్ కమిటి వారు ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగినది.ముఖ్యంగా బాన్సువాడ లో ఉన్న మదురాలయ బార్, రెస్టారెంట్ లో బార్ యజమాని సుధాకర్ గౌడ్ ఉదయం 9గంటలకు బార్ ను ఓపెన్ చేశారని, ఒక వైన్ షాపు యజమాని మీ మీద పిర్యాదు చేశారని, మీ బార్ పైన కేస్ నమోదు చేస్తానని బెదిరించడం తో ఆయన మనస్తాపానికి గురి అయినారు. ఆ బార్ నష్టాలలో ఉండి, అక్కడి నుండి మరొక చోటికి మార్చడం జరిగింది .ఐన నష్టాలలో వున్న కూడా నడుపుచున్నారు. చుట్టు ప్రక్కల ఉన్న వైన్ షాపు లు దానికి ఈ పర్మిట్ రూము రూల్స్ కు విరుద్ధంగా, బెల్టు షాపులు వుండడం వలన నేను నష్టాలలో వున్నను. నా బార్ ను రూల్స్ ప్రకారం ఓపెన్ చేయలేదని అంటున్నారు. అందుకని వైన్స్ షాప్ పర్మిట్ రూము, బెల్ట్ షాపు విచ్చల విడిగా వున్నాయి. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి వాటిని నిర్మూలించాలని ఎక్సైజ్ సీఐ ఆఫిస్ ముందు ధర్నా చేశారు.అందుకు ఇలాంటి పర్మిట్ రూము ల వలన ఆ బార్ యజమాని ఒక్కరే కాదు, మన స్టేట్ లో వున్న అన్ని బార్ యాజమానులు నష్టాలలో ఉన్నాం. అదే విధంగా మేము30 మందికి ఉద్యోగాలు ఇస్తూ, వారికీ జీవనోపాధి కల్పిస్తున్నాం . అందుకని వారికీ మన స్టేట్ అసోసియేషన్ కమిటి వారికీ మద్దతు ఇస్తూ ప్రభుత్వం దృష్టి కి వెళ్లి సిఎం, ఎక్సైజ్ మంత్రి ,మా బాధలను అర్థం చేసుకొని మా బార్ యజమను లను ఆదుకోవాలనికోరుతున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దామోదర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ పి .రాజు గౌడ్, గౌరవ అధ్యక్షులు జి .విజయ కుమార్ గౌడ్, జనరల్ సెక్రటరీ , ఏ. రామకృష్ణ, ట్రజరర్ శ్రీదర్ రెడ్డి, ఎన్. మోహన్ గౌడ్, ఏ. ఆంజనేయులు గౌడ్ తోపాటు తదితరులు. పాల్గొన్నారు.

జల్ జీవన్ మిషన్‌తో ప్రతి కుటుంబానికి సురక్షిత మంచినీరు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి గ్రామీణ గృహానికి సురక్షిత తాగునీరు అందించాలనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు జల్ జీవన్ మిషన్ ప్రతినిధులు శ్రీనివాస్ పేర్కొన్నారు.శుక్రవారం జల్ జీవన్ మిషన్ సిబ్బంది ఎడపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ నల్లాల ద్వారా సరఫరా అవుతున్న త్రాగునీటిని పరీక్షలు నిర్వహించారు.అలాగే సాంపుళ్ళు సేకరించి ఢిల్లీ ల్యాబ్‌కు తరలించనున్నట్లు తెలిపారు.ఈమేరకు నీటి ట్యాంక్ లు, అంగన్వాడీ కేంద్రాల్లో నీటి పరీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రతి కుటుంబానికి సురక్షిత మంచినీరు అందించాలనే సంకల్పంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జల్ జీవన్ మిషన్ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నా యన్నారు.ఇందులో భాగంగా ఇంటింటికి కొళాయి కనెక్షన్‌ను ఇవ్వడం జరుగుతోందన్నారు. జల్‌జీవన్ మిషన్ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు అనుబంధ శాఖలన్నీ సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతు న్నాయని. ప్రతి గృహానికి మంచినీటి కొళాయిని ఏర్పాటు చేసి సురక్షిత మంచినీటిని అందించి తద్వారా ప్రజారోగ్య పరిరక్షణకు పాటుపడడమే దీని లక్ష్యమని పేర్కొన్నారు.. అలాగే నీరు వృథా కాకుండా సంరక్షించి భావితరాలకు నీటి కొరత లేకుం డా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సురక్షిత మంచినీటి కొళాయిలను మొదట అన్ని గ్రామాల్లో గల సామాజిక భవనాలకు,పాఠశాలలకు,పంచాయతీ,అంగన్వాడీ భవనాలకు,ఆరోగ్య కేంద్రాలకు మొదటి ప్రాదాన్యత ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ భాస్కర్,మిషన్ భగీరథ సిబ్బంది ప్రదీప్ వినోద్, కారోబార్ లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

నెంబర్ ప్లేట్ లేని 5 వాహనాలు సీజ్

తుంగతుర్తి ఎస్ఐ ఏడుకొండలు

టైమ్స్ ఆఫ్ వార్త, సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండలం లోని నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరికలు తెలిపినప్పటికీ ద్విచక్ర వాహన ద్వారాలు నెంబర్ ప్లేట్లను అమర్చకపోవడం ఎన్నోసార్లు ఫైన్ విధించినప్పటికీ పట్టించుకోకపోవడంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నెంబర్ ప్లేట్ లేనిది చక్ర వాహనదారుల ఐదు బండ్లను సీజ్ చేసినట్లు ఎస్సై ఏడుకొండలు పత్రికా సమావేశంలో మాట్లాడుతూ గత కొన్ని నెలల నుండి ద్విచక్ర వాహనదారులు లైసెన్సులు వాహనానికి ఇన్సూరెన్స్ హెల్మెట్ లేని వారికి ఫైన్ విధించామని వాటి పైన ద్విచక్ర వాహనదారులు చాలాన్ రూపంలో కట్టి వాహనాలను నడుపుకోవాలని వారు హెచ్చరించారు, మండలంలోని ప్రతి గ్రామ ప్రజలకు తెలియపరచినది ఏమనగా ద్విచక్ర వాహనం నడిపేవారు లైసెన్సు పొంది ఉండాలని లేని వారికి కూడా ఫైన్ వేసి ఒకటి రెండుసార్లు తెలియపరుస్తూ వాహనాల ఫైన్ కట్టని వారికి కేసు నమోదు చేసి కోర్టుకు పంపిస్తామన్నారు. ప్రతి ద్విచక్ర వాహనానికి నెంబర్ ప్లేట్లు అమర్చి తగు జాగ్రత్తగా నడుపుకోవాలని త్రిబుల్ రైడింగ్ చేయకూడదని వాహనదారులను హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల పోలీస్ వారు పాల్గొన్నారు.

గంజాయి, డ్రగ్స్‌ను నియంత్రించాలి

పిడిఎస్యు, పి వై ఎల్ ఆధ్వర్యంలో ఎసిపికి వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాలను నియంత్రించాలని కోరుతూ పిడిఎస్యు, పివైఎల్ ఆధ్వర్యంలో నిజామాబాద్ అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ గంజాయి ఇతర మాదకద్రవ్యాలకు విద్యార్థులు, యువత అలవాటు పడుతున్నారని, ఇందుకు డ్రగ్స్ విరివిగా దొరకడమే కారణమనీ ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ముఖ్యంగా నిజామాబాద్ నగరంలో విద్యాసంస్థలు దాని చుట్టుపక్కల చిన్నచిన్న షాపుల్లో గంజాయి ఇతర మారకద్రవ్యాలు అమ్ముతూ విద్యార్థుల్ని యువతను డ్రగ్స్ కు బానిసలను చేస్తున్నారన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడి విద్యార్థులు, యువత తమ విలువైన జీవితాలను కోల్పోతున్నారని, ఈ డ్రగ్స్ కు అలవాటు పడిన వారితో శాంతిభద్రతలకు కూడా పెనుముప్పు పొంచిఉన్నదన్నారు. కంటేశ్వర్ బైపాస్ నుంచి ప్రభుత్వ గిరిరాజ్ కాలేజీ వరకు డ్రగ్స్, గంజాయికి పలు షాపులు అడ్డాలుగా మారాయన్నారు. గిరిరాజ్ కాలేజీ, పరిసరాల్లో చాలామంది టీనేజీ విద్యార్థులు డ్రగ్స్ సేవిస్తున్నారన్నారు. ఈ డ్రగ్స్ మత్తులో గొడవలు పడుతున్నారని, హత్యలు, అత్యాచారాలు చేయడానికి కూడా వెనుకాడడం లేదన్నారు. రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు, మారుమూల శివారు ప్రాంతాల్లో గంజాయి డ్రగ్స్ విరివిగా లభ్యమవుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి డ్రగ్స్ ఇతర మాదకద్రవ్యాలను నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని, గంజాయి, డ్రగ్స్, ఈ సిగరెట్ లాంటి మాదకద్రవ్యాలను నియంత్రించడంలో కమిషనరేట్ స్థాయిలో టాస్క్ ఫోర్స్ నియమించాలని, ముఖ్యంగా విద్యాసంస్థలు దాని చుట్టూ పరిసర ప్రాంతాల్లో నిఘా చేపట్టాలని కోరారు. గంజాయి డ్రగ్స్ అమ్ముతున్న పాత్రధారులను, సూత్రధారులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ నిజామాబాద్ డివిజన్ అధ్యక్షుడు సాయిబాబా, వీడియోస్ నగర నాయకులు ఎం. డి. నసీర్, ఎ. సృజన్ తదితరులు పాల్గొన్నారు.

చింతకాని మండల బిజెపి మండల అధ్యక్షుడిగా కొండా గోపి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల బిజెపి అధ్యక్షుడిగా కొండా గోపిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షులు గల్లా సత్యనారాయణ తెలియజేశారు. కొండా గోపి గత మూడు సంవత్సరాల నుండి చింతకాని మండల యువ మోర్చా అధ్యక్షుడిగా మండలంలో యువతకి, వెనుకబడిన తరగతుల వారి సమస్యలను పరిష్కరించడంలో ముందున్నారు. అధికార పక్షంలో ఏ పార్టీ ఉన్న ప్రజల సమస్యకే ముందుండి పోరాడారు. అతి చిన్న వయసులో రాజకీయంలోనికి ప్రవేశించి, బిజెపి మండల అధ్యక్షుడిగా ఈరోజు ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా కొండా గోపి మాట్లాడుతూ యువ మోర్చా అధ్యక్షుడిగా నాకు ఇచ్చిన బాధ్యతను మండలంలో పార్టీ ఎదుగుదలకు ప్రజల సమస్యలు తీర్చుటకు కృషి చేశాను. ఇప్పుడు చింతకాని మండల అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు సంతోషిస్తున్నాను. ఇక నుండి మండలంలో ప్రజా సమస్యలు తీర్చుటకు మరింత బాధ్యత నాపై ఉందని అన్నారు. ఈ బాధ్యతను నాకు గొప్పగించిన ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షులు గల్లా సత్యనారాయణ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను మండల అధ్యక్షుడిగా ఎన్నుకోవడానికి తోడ్పడిన మండల నాయకులకు నా మిత్రులకు ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు ఇమ్మడి సత్యనారాయణ గారు, జిల్లా కార్యవర్గ సభ్యులు అనగాని రామారావు మరియు చెన్నూరి నాగచారి, గోదా మంగయ్య, యువమోర్చ మండల ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి గోపి, పగడాల విగ్నేష్, బైరు సుందరావు, తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మాజీ ప్రజా ప్రతినిధులు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ను మండలానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా వారిని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ శాలువాతో సత్కరించి అభినందించారు. ఐదు సంవత్సరాలు ప్రజలకు మెరుగైన సేవలందించారని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పద్మ నాగభూషణం గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ యాదగిరి, పెద్ద మల్లారెడ్డి ఎంపీటీసీ సభ్యుడు, కోడూరు సాయ గౌడ్ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు సాయి రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు యశోద, సువర్ణ, మంజుల, కో ఆప్షన్ నెంబర్ సుల్తానా పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు మండలంలోని పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేక అధికారిని రజిత చెప్పారు. శుక్రవారం ఫ్రెండే-డై డే సందర్భంగా మండలంలోని బస్వాపూర్ గ్రామంలో ఆమె పర్యటించి నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి దయాకర్, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న పర్మిట్ రూమ్లపై ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ ఎస్ హెచ్ ఓ పరిధిలో గల మద్యం దుకాణాల పక్కన గల పర్మిటరులలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా విచ్చలవిడిగా మద్యం సిటీంగులు నిర్వహిస్తూ బెంచిలు. టేబుల్ లు ఏర్పాటు చేసి బార్లను తలపించినట్లు నడిపిస్తున్నరు పర్మిట్ రూంలో రకరకాల తినుబండారాలు ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు ఫుడ్ సేఫ్టీ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఫుడ్ విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు డివిజన్ పరిధిలోని అనేక గ్రామాలలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారు బెల్ట్ షాపులు నిర్వహించడం వల్ల గ్రామాలలోని యువత మద్యానికి బానిసై దొంగతనాలకు హత్యలకు మానబంగాలకుపాల్పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అందుకని వెంటనే సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి శాఖ పరమైన చర్యలు తీసుకొని మద్యం మత్తు నుండి ప్రజలను, యువతను, కాపాడాలని మహిళలు కోరుతున్నారు.

అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండల కేంద్రంలోని స్థానిక గిద్ద హరిజనవాడలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగ న్వాడి కేంద్రం చుట్టూ పక్కల పరిసర ప్రాంతాలలో మొలిచిన గడ్డిని తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ ఉన్నారు.

మహిళా శక్తి" పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మహిళా శక్తి" పథకాన్ని జిల్లాలో సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సెర్ప్, స్త్రీనిధి సిబ్బందికి మహిళా శక్తి కార్యక్రమం అమలుపై ఏపీఎంలు, సీసీలు, జిల్లా మహిళా సంఘ సభ్యులతో కలసి కలెక్టర్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సభ్యులకు మరింత చేయూత ఇచ్చేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నదని, ఈ పథకం కింద గ్రామ సమాఖ్యలోని సంఘాలకు కోటి రూపాయల రుణాలను అందజేయడంతో పాటు, ఎస్ హెచ్ జి మహిళలకు ఐదు లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.. మహిళలకు ఆర్థికంగా శక్తిమంతులను చేసి వారిని కోటీశ్వరులను చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని, ఈ పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా నెరవేర్చాలని సూచించారు. స్వయం సహాయ సంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడం మహిళా శక్తి పథకం ప్రధానహేతుద్దేశాలని అన్నారు. సూక్ష్మ తరహా పరిశ్రమలను గుర్తించి, అందులో సంఘాలను ప్రోత్సహించడం, ఆయా సంఘాలలో మహిళలు తమ నైపుణ్యాలకు తగ్గ ఉత్పత్తులను ఎంచుకుని, ఆ ఉత్పత్తులకు అవసరమైన నైపుణ్యాన్ని అందించడం, ఉత్పత్తికి అవసరమైన ఆర్థిక సహకారం కోసం బ్యాంక్ లింకేజీల సదుపాయం కల్పించడం, ఉత్పత్తి అయిన సరుకులు మార్కెటింగ్ కు అవసరమైన ప్రణాళికలు, సహకారం అందివ్వడం మహిళాశక్తి పథకంలో భాగమని తెలిపారు. మహిళా శక్తి పథకంలో జిల్లాలో 2024- 25 సంవత్సరానికి11 వేల 618. మంది మహిళా సంఘాల సభ్యులకు 106 కోట్ల 93 లక్షల రూపాయల విలువ గల కార్యాచరణ ప్రణాళికను చేపట్టడం జరుగుతుందని, మైక్రో ఎంటర్ప్రైజెస్, హోపర్మనెంట్ స్టిచింగ్ సెంటర్లు, పాడి గేదెల పెంపకం, మొబైల్ ఫిష్ అవుట్ లెట్, పాల డైరీల ప్రోత్సాహం, పశుసేవ కేంద్రాలు, మహిళా శక్తి క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, వ్యవసాయ అనుబంధ పరికరాలు, ఈవెంట్ మేనేజ్మెంట్ లు తదితర 14 రకాల జీవనోపాదులు ఇందులో భాగమని తెలిపారు. మహిళల ఆర్థిక శక్తిని బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా శక్తి పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా అమలు చేసి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని సూచించారు. చిరు వ్యాపారులను ప్రోత్సహించాలని వారికి అవగాహన కార్యక్రమాలు చేపట్టి అండగా నిలబడాలని తెలియజేస్తూ మహిళా శక్తి పథకానికి సంబంధించి లబ్ధిదారులను నిర్ణీత సమయంలోగాహా గుర్తించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాసరావు మెప్మా పీడీ ఇందిర, అడిషనల్ డి ఆర్ డి ఓ సరస్వతి జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, మత్స్య శాఖ అధికారి నరసింహారావు జిల్లా పరిశ్రమల శాఖ అధికారి కృష్ణమూర్తి పశుసంవర్ధక శాఖ అధికారి విజయ శేఖర్ రెడ్డి ,జిల్లా సమైక్య అధ్యక్షురాలు నవనీత జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఏపీఎంలు ,సీసీలు, వివిధ మహిళా సంఘాల అధ్యక్షులు సంఘ సభ్యులు పాల్గొన్నారు

గంజాయి, గుట్కా అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్స్

టైమ్స్ ఆఫ్ వార్త -మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు గంజాయి, గుట్కా అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి మహబూబాబాద్ జిల్లాలో యువత మాదకద్రవ్యల బారిన పడకుండా ఉండేందుకు జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు చేపట్టి జిల్లాను జల్లాడా పడుతున్నారు.

ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజును అభినందించిన బాన్సువాడ మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజును బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చమందించి ,శాలువాతో సన్మానించి, అభినందనలు, శుభాకాంక్షలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు కాలేక్, మాజీ జిల్లా పరిషత్ కో ఆప్షన్ నెంబర్ అలీబిన్ అబ్దుల్లా తోపాటు

స్థానిక నాయకులు షేక్ అజీమ్ ,అఫ్రోజ్, తోపాటు తదితరులు, పాల్గొన్నారు.

విధులలో భాగంగా పసిపానును లాలీస్తు తల్లికి బాసటగా నిలిచినా మహిళా కానిస్టేబుల్ సుమలత

టైమ్స్ ఆఫ్ వార్త -మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

కొత్తగూడ మండల కేంద్రంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో అధికారులతో కలసి మంత్రి సీతక్క ఏజెన్సీ గ్రామాల్లోని ప్రజల సమస్యల వినతులు స్వీకరిస్తున్న క్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడం జరిగింది. ఈ సందర్భంగా ఒక మహిళా తన సమస్యను విన్నవించు క్రమంలో తన పాపను మహిళా కానిస్టేబుల్ సుమలత ఎత్తుకొని లాలిస్తున్న తల్లికి బాసటగా నిలిచింది. తల్లి సానుకూలంగా తన సమస్యను ప్రజాదర్బార్ లో విన్నవించికుంది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 13-07-2024

మెదక్ పట్టణంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం

మెదక్ ట్రాన్స్‌కో ఏడీఈ మోహన్‌బాబు

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లా కేంద్రంలోని 33/11 కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు, తదితర కరెంట్ పనులు చేయనున్న నేపథ్యంలో మెదక్ పట్టణం తో పాటు ఐ. డి. ఓ. సి , ఎస్ పి ఆఫీసు, ఔరంగాబాద్,ఆసులపల్లి వీళ్ళజ్ కు శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మెదక్ ట్రాన్స్‌కో ఏడీఈ మోహన్‌బాబు, మెదక్ పట్టణ ట్రాన్స్‌కో ఏఈ జావేద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు శనివారం ఉదయం 9.00 గంటల నుంచి 2.00 గంటల వరకు మెదక్ పట్టణంలో కరెంట్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏడీఈ, ఏఈలు పేర్కొన్నారు. ఈ విషయంలో మెదక్ పట్టణ ప్రజలు తమకు సహకరించాలని ఏడీఈ మోహన్‌బాబు, ఏఈ జావేద్ కోరారు.

మానాల మోహన్ రెడ్డిని సన్మానించిన కేశ వేణు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ గా భాద్యతలు చేపట్టిన మానాల మోహన్ రెడ్డి ని హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో నిజామాబాద్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేశ వేణు తన బృందంతో కలిసి మానాల మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ మోహన్ రెడ్డికి చైర్మన్ పదవి రావడం సంతోషంగా వుందని, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వ్యక్తి అని ప్రశంసించారు. ఆయనకు ఈ పదవి రావడం అంటే కష్టపడే వారికి గుర్తింపు వుంటుంది అనే విషయాన్ని తేలుపుతుందని, మోహన్ రెడ్డి చైర్మన్ గా సహకార యూనియన్ ను బలోపేతం చేస్తూ రాష్ట్ర మంత ఒకటిగా చేసి రేవంత్ రెడ్డికి మరింత బలం చేకూరుస్థారని ఆశీస్తూ ఆయనను సన్మానించారు. అదేవిధంగా మోహన్ రెడ్డికి చైర్మన్ పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అందుకు సహకరించిన జిల్లా పెద్ద నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు కొండపాక రాజేష్, సుదీప్ రెడ్డి పాల్గొన్నారు.

స్వాతంత్ర దినోత్సవం రోజున ప్రతిభా పురస్కారాలు

అర్హులైన వారు 31 లోగా దరఖాస్తు చేసుకోవాలి

రాష్ట్ర వంజరి సంఘం ఉపాధ్యక్షుడు మాస్టర్ శ్రీనివాస్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వంజరి సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రజల సంఘం ఉపాధ్యక్షుడు మాస్టర్ శ్రీనివాసరావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పైబడిన కోర్సులలో 80 శాతానికి పైగా మార్కులు సాధించిన వారికి తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం అధ్యక్ష కార్యదర్శులు నరేష్, కొండల్ ఆదేశాలనుసారం రాష్ట్ర సంఘ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతిభా పురస్కారాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం ఉపాధ్యక్షుడు మాస్టర్ శ్రీనివాసరావు, రాష్ట్ర సంఘ, నిజామాబాద్ జిల్లా ప్రతినిధులు నిర్వహించిన మీడియా సమావేశం ద్వారా నిజామాబాద్ విద్యార్థినిలకు తెలియజేశారు. ఈ ప్రతిభా పురస్కారాలు ఎవరైతే అర్హులు ఉంటారో వారు సుభాష్ నగర్ లోని కార్యాలయంలో ఈనెల 31 లోపు తమ మార్కుల మెమో, బయోడేటాను అందజేసినట్లయితే వాటిలో నుంచి ఎంపిక చేసి తెలంగాణ రాష్ట్ర వంజరీ సంఘం ఆధ్వర్యంలో పురస్కారాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. మిగతా వివరాల కోసం 98484 90055, 98493 91493 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు. ఇదేవిధంగా జిల్లా స్థాయిలోనూ ప్రతిభా పురస్కారాలు అందజేయడం జరుగుతుందనీ తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం నిజామాబాద్ ప్రతినిధులు రాష్ట్ర నాయకులు కాలేరు గడ్డం శ్రీనివాస్, మయావర్ సాయిరాం, నగర అధ్యక్షుడు గంగోనే గంగాధర్, జిల్లా అధ్యక్షుడు భోనేకర్ భూమయ్య పాల్గొన్నారు.

నాయకులను ఉత్పత్తి చేసే కర్మాగారం కాంగ్రెస్

జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విక్కి యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కాంగ్రెస్ పార్టీ అంటేనే నాణ్యమైన, యోగ్యమైన, అసలైన నాయకులను ఉత్పత్తి చేసే కర్మాగారం అని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విక్కీ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విక్కీ యాదవ్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ ఎన్నికల నోటిఫికేషన్ విడులైన సందర్భంగా ఎన్నికల అధికారి జెడ్ ఆర్ ఓ ప్రశాంత్ జిల్లాకు విచ్చేసి ఎన్నికల అవగాహన కల్పించారని, యువజన కాంగ్రెస్ నాయకత్వ లక్షణాలు, రాజకీయాలో రాణించాలనుకునే ప్రతి యువతి యువకులు యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేసి నాయకుడిగా ఎదిగే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలనీ కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను ఉత్పత్తి చేసే ఒక కర్మాగారం అని ఈరోజు దేశంలో, రాష్ట్రంలో ఉన్న ఎందరో గొప్ప గొప్ప నాయకులు యువజన కాంగ్రెస్ ద్వారానే రాష్ట్ర రాజకీయాల్లో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని అన్నారు. కావున మండల, అసెంబ్లీ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీ చేసి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం ఎన్నికల అధికారి జెడ్ ఆర్ వో ప్రశాంతును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నవాజ్, రాష్ట్ర నాయకులు ముదస్సిర్, అద్నాన్, మోయిన్, శుభం, వినోద్, సాయి కుమార్ పాల్గొన్నారు.

అంగన్వాడి ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం తగదు

యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు

ఏ. రమేష్ బాబు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అంగన్వాడి ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు ఏ. రమేష్ బాబు అన్నారు. అంగన్వాడి ఉద్యోగులకు 65 సంవత్సరాలు నిండిన వారిని జూలై 1వ తేదీ నుంచి విధుల్లోకి రాకూడదని ఆదేశించిన ప్రభుత్వం జీవో నెంబర్ 10ని ఉపసంహరించుకొని గత ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని, టీచర్ కు లక్షలు ఆయాకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చి వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని గత వారం రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా రిలే దీక్షలు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం వృద్ధాప్యంలో కూడా అంగన్వాడీలను నిర్లక్ష్యం చేయటం సరైంది కాదని తెలిపారు. నేటికీ 7వ రోజు ధర్నా చౌక్ లో జరుగుతున్న నిరసన కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షుడు ఏ. రమేష్ బాబు పాల్గొని సంఘీభావం ప్రకటించి వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 30 నుంచి 40 సంవత్సరాల వరకు అనేకమంది పిల్లలకు సేవలందించడంతోపాటు అనేక ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయటానికి సహకరించిన వారిని చివరి దశలో ఇబ్బందులు పెట్టటం భావ్యం కాదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే రిటైర్డ్ అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేయాల్సి వస్తుందని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ అంగన్వాడీ ఉద్యోగులు కళావతి, సావిత్రి, లక్ష్మి, జరీనా, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో

ఎంపీ అరవింద్, జిల్లా నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

హైదరాబాదులో జరిగిన భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ పాల్గొన్నారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి అధ్యక్షతన శంషాబాద్ లోని మల్లిక కన్వెన్షన్ లో తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హాజరయ్యారు. అయితే ఈ సమావేశంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అర్వింద్ ధర్మపురి, బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు, అసెంబ్లీ కన్వీనర్లు, కార్పోరేటర్లు పాల్గొన్నారు.

ఎన్నికల నివేదికను సమర్పించిన

ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల నివేదికను మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి నివేదికన సమర్పించారు. హైదరాబాద్ లో కురియన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీటింగ్ లో ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల నివేదికను మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తోపాటు తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, బాల్కొండ బాధ్యులు సునీల్ రెడ్డి ఉన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

కమ్యూనిటీ హెల్త్ సెంటర్, పాఠశాలలు తనిఖీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ ఆసుపత్రులకు ఎంతో నమ్మకంతో వచ్చే నిరుపేదలు, సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించి, సర్కారు దవాఖానాల పనితీరుపై మరింత నమ్మకాన్ని పెంపొందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వైద్యాధికారులు, సిబ్బందికి హితవు పలికారు. శుక్రవారం ఆయన వర్ని మండల కేంద్రంలోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేశారు. 30 పడకల సామర్థ్యం కలిగిన ఈ ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలోని రిజిస్ట్రేషన్ కౌంటర్, అవుట్ పేషంట్, ఇన్-పేషంట్ విభాగాలు, వివిధ వార్డులను సందర్శించారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఆరోగ్య మేళా సందర్భంగా అందిస్తున్న ప్రత్యేక వైద్య చికిత్సలు, మధుమేహం, రక్తపరీక్షలు చేస్తున్న తీరును పరిశీలించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు సగటున ఎంతమంది రోగులు వస్తారు, ఎంతమంది ఇన్ పేషంట్లుగా చేరుతున్నారు, స్థానికంగానే కాన్పులు చేస్తున్నారా అని వైద్యులను ఆరా తీశారు. సాధారణ ప్రసవాలను స్థానికంగానే చేస్తున్నామని, హైరిస్క్ కేసులను బోధన్ లోని జిల్లా ఆసుపత్రికి, నిజామాబాద్ లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నామని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేశారు. రోగులను పలుకరించి వారికి అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు అందుబాటులో ఉండడం లేదని పలువురు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తన వెంట ఉన్న జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా గల అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేయాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది అందరూ తప్పనిసరిగా సమయపాలన పాటించేలా పర్యవేక్షణ చేయాలని, ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలందేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, డీఈఓ ఎన్. వీ. దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజురీయంబర్స్‌మెంట్స్

విడుదల చేయాలని ప్లేట్లతో నిరసన

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్కు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారత విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్ మెంట్స్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక ధర్నా చౌక్ వద్ద ప్లేట్ లతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విష్ణేష్ మాట్లడతూ గత ఆరేళ్ళ నుంచి విద్యార్థుల కు ఇవ్వవలసిన ఫీజులను ప్రభుత్వం చెల్లించడం లేదని, తెలంగాణ రాష్ట్రంలోహా సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్ షిప్స్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారన్నారు. వీరికి సంవత్సరానికి రూ. 3000 వేల కోట్లు అవసరం అవుతాయన్నారు. కానీ 2019 నుంచి ఇప్పటి వరకు బకాయిలు పేరుకోని ఉన్నాయన్నారు. 2019 - 2020 - 800 కోట్లు, 2020-2021 -2356 కోట్లు, 2021-2022 - 2100.43 కోట్లు, 2022-2023 - 2958.14 కోట్లు మొత్తం 8214.57 కోట్లు రూపాయలు ఫీజుల బకాయిలు ఉన్నాయని ఆయన వివరించారు. విద్యార్థులు ఆందోళనలు చేసినప్పుడు ప్రభుత్వం టోకెన్లు జారీ చేయడం తప్ప ట్రెజరీల నుంచి ఒక్కరూపాయి కూడా నిధులు విడుదల చేయడం లేదన్నారు. ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజులు రాలేదనే పేరుతో విద్యార్థులకు సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదని, ఉన్నత చదువులకు వెళ్ళాలనే విద్యార్థులు తల్లిదండ్రులు సర్టిఫికెట్స్ కోసం వడ్డీలకు అప్పులు చేస్తున్న దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొనడం చాలా బాధాకరం అన్నారు. కళాశాల యాజమాన్యాలు కూడా కళాశాల నడపడానికి బయట నుంచి అప్పులు తెచ్చామని, ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలలు మూతవేసే పరిస్థితి ఉందని వాపోతున్నారు. తక్షణమే పెండింగ్ ఉపకార వేతనాలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా నిజామాబాద్ జిల్లాకు సంబంధించి 200 కోట్ల పెండింగ్ బకాయిలు ఉన్నాయని అన్నారు. స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్స్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు, వాటిని విడుదల చేసేందుకు ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది కానీ ఆయా మార్గదర్శకాలు ప్రభుత్వమే అమలు చేయడం లేదన్నారు. అకడమిక్ ఇయర్ ప్రారంభంలోనే విద్యార్థుల నుంచి దరఖాస్తులు తీసుకోని ప్రభుత్వం పరిశీలన చేయాలని సూచించారు. పరిశీలనలో అర్హులు అని తెలితే ముందే 25 శాతం చెల్లించాలని, అకడమిక్ ఇయర్ మధ్యలో 50 శాతం, మిగిలిన ఫీజులు సంవత్సరం చివర్లో చెల్లించాల్సింటుందన్నారు. కానీ ఈ నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వాలు పాటించడం లేదని, విద్యార్థి దరఖాస్తు చేసుకొని తన కోర్సు ముగిసే వరకు కూడా ఫీజులు విడుదల చేయడం లేదన్నారు. ఫలితంగా విద్యార్థులు ఉన్నత చదువులు చదివే పరిస్థితి లేకుండా పోతుందన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా బి.సి. విద్యార్థుల కు ఎక్కువ ఫీజులు బకాయిలు ఉన్న పరిస్థితి ఉందని, డబ్బులు చెల్లించలేని విద్యార్థులు సర్టిఫికెట్స్ కళశాలలో వదిలేసి చదువులకు స్వస్తి చెప్పి ప్రైవేట్ ఉద్యోగాల వైపు వెళ్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దీపిక, జిల్లా నాయకులు విశాల్, సతీష్, రాజు, అజాద్, తదితర నాయకులు పాల్గొన్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 13-07-2024

ముదిరాజ్‌ల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేయాలి

పల్లెబోయిన అశోక్, చొప్పరి సోమయ్య

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ-ఏలోకి మార్చాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్రప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ముదిరాజులకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15న రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్వోలకు ఇచ్చే వినతి పత్రాల పోస్టర్లను ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య ఆధ్వర్యంలో శుక్రవారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వం ముదిరాజులకు ఉచితంగా పంపిణీ చేసే చేప పిల్లలకు బదులు నగదును బదిలీ చేస్తే ముదిరాజులకు ఉపయోగకరంగా ఉంటుందని కోరారు. ముదిరాజ్‌ల సంక్షేమానికి ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, రూ.1000 కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. చెరువులు, కుంటలపై ముదిరాజులకు సంపూర్ణ హక్కులు కేటాయించాలని కోరారు. త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో ముదిరాజులకు స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి, జిల్లా ప్రధాన కార్యదర్శి నీరోటి సదానందం, నాయకులు కోటి, చెవ్వు కాశీనాథం, అల్లాడి నరసయ్య, గుండా రాకేష్, భూస సుధాకర్, బచ్చల స్వామి, రమేష్, నారెల్లి సుధాకర్, కుమారస్వామి, సుంకరి స్వామి, సుభాష్, భీంరాజ్, వివిధ గ్రామాల ముదిరాజ్ కుల బందువులు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల రక్షణ చట్టం అమలు కోసం కృషి చేయాలి

దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షున్ని కలిసి కోరిన ఇందూరు వినియోగదారుల సమితి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వినియోగదారుల రక్షణ చట్టాన్ని సక్రమంగా అమలు చేయడానికి కృషి చేయాలని నిజామాబాద్ ఇందూరు వినియోగదారుల సమన్వయ సమితి సభ్యుల ఆధ్వర్యంలో హను మకొండలో కార్యవర్గ కమిటీ కలిసి దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షుడు డాక్టర్ పల్లెపాడు దామోదర్ ను కోరారు. నిజామాబాదులో ఆహార కల్తీ, అక్రమ మైనింగ్ కానీ, తునిక కొలతలు మోసాలు, అదే విధంగా చిటఫండ్ కంపెనీల మోసాలపై, రియల్ ఎస్టేట్ మోసాలపై, ప్రవేట్ పాఠశాలల్లో అధిక ఫీజు వసూలు పై, అనేక వినియోగదారుల మోసలపై దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల అధ్యక్షుడు డాక్టర్ పల్లెపాడు దామోదర్ సహకరించాలని కోరారు. ఈ క్రమంలో వినియోగదారుల సంఘాల ప్రక్షాళన గ్రామ గ్రామాన వినియోగదారుల చైతన్య కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ముఖ్య విషయంగా ఆహార కల్తిపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచిస్తానని హామీ ఇచ్చినట్లు సమన్వయ సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి సంబరాజు చక్రపాణి, ఇందూరు వినియోగదారుల సమైక్య సమితి అధ్యక్షుడు అనిల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, సంయుక్త కార్యదర్శులు గైని రత్నాకర్, మహాదేవ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

లెక్చరర్లు, సిబ్బంది కలిసి అడ్మిషన్ల కోసం కృషి చేయాలి

ప్రభుత్వం కల్పిస్తున్న వసతి సౌకర్యాలపై అవగాహన కల్పించాలి

జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవికుమార్

ప్రభుత్వ కళాశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన డి ఐ ఈ ఓ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో అడ్మిషన్లు స్వల్పంగా ఉన్నాయని అసంతృప్తిని వ్యక్తం చేస్తూ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్లతో పాటు సిబ్బంది అంతా కలిసి గ్రామాలలో పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను కళాశాలలో చేర్పించేందుకు కృషి చేయాలని ఇంటర్మీడియట్ విద్యాధికారి రవికుమార్ ఆదేశించారు. నిజామాబాద్ జిల్లా లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలను జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా మాక్లూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలను నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య అధికారి రవి కుమార్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ కళాశాలలలో 2023 - 24 విద్య సంవత్సరం పరీక్షల ఫలితాలపై సమీక్షించారు. అదేవిధంగా 2024 - 25 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల ప్రక్రియ పై సమీక్ష నిర్వహించారు. మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల సంఖ్య ఆశించిన మేరకు లేనందున విద్యార్థుల చేరిక కోసం ఇంకా అధ్యాపకులు, సిబ్బంది ప్రతి గ్రామంలో పదవ తరగతి పాసైన విద్యార్థులను చేర్పించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. అలాగే అధ్యాపకుల పనితీరు, గత విద్యా సంవత్సరంలో విద్యార్థులకు వచ్చిన మార్కులు, పాస్ పర్సెంటేజీలపై ప్రతి అధ్యాపకుని అడిగి తెలుసుకున్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో మరిన్ని మంచి ఫలితాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా ప్రభుత్వ కళాశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, లైబ్రరీలు, ప్రయోగశాలల నిర్వహణ, మూత్రశాలలు, మరుగుదొడ్లు, మంచినీటి వసతి పై ప్రజలకు అవగాహన కలిగించి ఇంటర్ ఉచిత విద్యను పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అందించేందుకు కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా కళాశాల కార్యాలయ సిబ్బంది పని తీరు పై సమీక్షించారు. ఈ సమావేశాలలో ఐలపూర్ ప్రిన్సిపాల్ పెద్ది నారాయణ, మక్లూర్ ప్రిన్సిపాల్ గంగారాం, కళాశాలల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు క్రీడా సామాగ్రి అందజేత

దాతలుగా ముందుకు వచ్చిన మధుసూదన్ రెడ్డి, మల్లేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తొర్లికొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి క్రీడా సామాగ్రిని అందజేశారు. తొర్లికొండ పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో స్థానిక వాస్తవ్యుడైన జిల్లా బేస్ బాల్ సంఘం అధ్యక్షుడు ఎల్. మధుసూదన్ రెడ్డి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం, జిల్లా వాలీబాల్ సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్ పాఠశాల క్రీడాకారులకు రూ.10వేల విలువగల క్రీడా సామాగ్రిని అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ పాఠశాలలో క్రీడ స్ఫూర్తిని పెంపొందించడానికి పాఠశాల విద్యార్థులకు అవసరమైన క్రీడా సామాగ్రిని అందజేసేందుకు ఎల్లవేళలా మా వంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ తొర్లికొండ పాఠశాలకు క్రీడా సామాగ్రిని అందజేసేందుకు దాతలు ముందుకు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా మీ సహాయ సహకారాలతో విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సింగారం గంగా జమున, మాజీ ఉపసర్పంచ్ ఈర్ల భూమేష్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సాయిలు, రామకృష్ణ, నరసింహ, గంగాధర్, సునీత, కృష్ణ, మాలతి, ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ పాల్గొన్నారు.

బ్యాంక్ సిబ్బందికి వీడ్కోల సన్మానం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ క్యాషియర్ లు బదిలీపై వెళ్లడంతో వారికి గ్రామస్తులు వీడ్కోల సన్మానం ఏర్పాటు చేశారు. ఎడపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సాయి మేఘన నిర్మల్,క్యాషియర్ వెంకటేష్ నిజామాబాద్ కు బదిలీపై వెళ్తుండడంతో గ్రామస్తులు ప్రజాప్రతినిధులు శుక్రవారం ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ పోలమల్కారెడ్డి మాట్లాడుతూ... బ్యాంకు మేనేజర్ సాయి మేఘన బ్యాంకు ఖాతాదారులతో సఖ్యతగా మెలుగుతూ ఖాతాదారుల కు సేవలందిస్తూ వారి పేరు చిరస్థాయిగా నిలిచే విధంగా సేవలందించారని ఆయన కొనియాడారు. బ్యాంకులో క్యాషియర్ వెంకటేష్ సేవలు సైతం మరువలేనివని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లయ్యయాదవ్, భారీ, కామప్ప,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇస్కాన్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ జగన్నాథయాత్ర

ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

ఇందూర్ నగరంలోని ఇస్కాన్ కంటేశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ జగన్నాథ రథయాత్ర నిర్వహించారు. కంటేశ్వర్ ఆలయం నుంచి నగరంలోని విజయలక్ష్మి గార్డెన్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమం ఇస్కాన్ అధ్యక్షుడు రామ నందరాయ్ గౌరదాస్ ప్రభుజీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ మకరంద్, టెంపుల్ అధ్యక్షుడు శ్రీమన్ వేదంతా ప్రగతి, ఆర్ఎస్ఎస్ విభాగ ప్రచార శివకుమార్ జి పాల్గొని శ్రీ జగన్నాథ యాత్ర గురించి గొప్పగా వర్ణించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాధవ్ స్వామి యాదవ్, ఇస్కాన్ ప్రతినిధులు రఘు, ఆదిపురుషందన్, అశోక్ నీలైదాస్, నీతైచందు దాస్, బలరాకు ఆదిగురుదాస్, రమణ గోపేదాస్, సర్వానత్ ప్రభు, నవరూప ముకుంద దాస్, సునీల్ అక్షయ్, సుమంత్, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

పారదర్శకంగా 'మహిళా శక్తి' లబ్ధిదారుల ఎంపిక

వివక్షకు తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పష్టీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమం ద్వారా వివిధ యూనిట్ల స్థాపన కోసం పూర్తి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పష్టం చేశారు. లబ్ధిదారుల ఎంపికలో వివక్షను ప్రదర్శిస్తూ పొరపాట్లకు ఆస్కారం కల్పిస్తే, సంబంధిత ఏపీఎంలను బాధ్యులుగా పరిగణిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శుక్రవారం మహిళా శక్తి కార్యక్రమంపై జిల్లా, మండల మహిళా సమాఖ్య ప్రతినిధులకు, డీపీఎంలు, ఏపీఎంలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా శక్తి కార్యక్రమం ఉద్దేశ్యాన్ని కలెక్టర్ వివరిస్తూ, మహిళలను ఆర్థికంగా మరింత ప్రగతిబాటలో పయనింపజేయాలనే సంకల్పంతో ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఇప్పటికే పాఠశాల విద్యార్థులు ఏకరూప దుస్తులను కుట్టి ఇచ్చే బాధ్యతలతో పాటు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ బడులలో పనులను సైతం స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారానే కొనసాగిస్తోందని గుర్తు చేశారు. జిల్లాలో సుమారు లక్షా 80 వేల యూనిఫామ్స్ కుట్టే బాధ్యతలను మహిళా సంఘాలకు అందిస్తున్నామని, తద్వారా ఒక్కో జత కుట్టుకూలీ 75 రూపాయలు చొప్పున మహిళా సంఘాలకు సుమారు కోటిన్నర రూపాయల వరకు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. భవిష్యత్తులోనూ వీరికి అంగన్వాడీ సెంటర్లు, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ లు కుట్టించే ఆర్డర్లు కూడా అందిస్తామని అన్నారు. రెండవ జత ఏకరూప దుస్తులను త్వరితగతిన అందించేలా చూడాలని మహిళా సమాఖ్య ప్రతినిధులకు సూచించారు. కాగా, మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళా సంఘాలలో ఔత్సాహిక సభ్యులకు వారి అభిరుచికి అనుగుణంగా వివిధ యూనిట్ల స్థాపన కోసం ఎంపిక చేసే ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగాలని కలెక్టర్ ఏపీఎంలను ఆదేశించారు. ఆసక్తి, అభిరుచి, నైపుణ్యత, స్థానిక మార్కెట్ పరిస్థితులు వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని సభ్యులను ఎంపిక చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని మహిళా స్వయం సహాయక సంఘాలు, వాటిలో కొనసాగే ఔత్సాహిక సభ్యులకు ప్రయోజనం చేకూరేలా చూడాలని హితవు పలికారు. త్వరితగతిన యూనిట్ల గ్రౌండింగ్ కోసం చొరవ చూపాలని, ప్రతి యూనిట్ విజయవంతంగా కొనసాగేలా, తద్వారా మహిళా సాధికారత సాధించాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులకు తావులేకుండా మహిళా శక్తి కార్యక్రమం జిల్లాలో విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో మహిళా సంఘాల సభ్యులను కలిసి, వారికి ఏ రంగంలో ఆసక్తి ఉంది, స్థానికంగా మార్కెట్ స్థితిగతులను అధ్యయనం చేసి వివిధ యూనిట్ల స్థాపన కోసం బ్యాంకు రుణాలు ఇప్పించడం, నాణ్యమైన ఉత్పాదకత, మార్కెటింగ్ వంటి వాటికి తోడ్పాటును అందించాలని అన్నారు. యూనిట్లు నెలకొల్పిన తరువాత కూడా క్రమం తప్పకుండా వాటి పనితీరును పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం తొలివిడతగా మంజూరు చేసిన యూనిట్లను లక్ష్యానికి అనుగుణంగా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయించి, విజయవంతంగా నిర్వహిస్తే, వచ్చే ఏడాది మరింత పెద్ద ఎత్తున జిల్లాకు యూనిట్లు మంజూరయ్యేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మహిళా శక్తి కార్యక్రమాన్ని ఆషామాషీగా భావించకుండా, లబ్ధిదారుల ఎంపిక, యూనిట్ల స్థాపన, ఉత్పత్తుల మార్కెటింగ్ తదితర అన్ని అంశాలపై పూర్తిస్థాయిలో దృష్టిసారించి, మహిళలు ఆర్థికాభివృద్ధి దిశగా ముందడుగు వేసేలా ఏపీఎంలు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. వచ్చే వారం మలివిడత సమావేశం నిర్వహిస్తామని, సమగ్ర వివరాలతో రావాలని సూచించారు. క్షేత్రస్థాయిలో తాను కూడా యూనిట్లను పరిశీలిస్తానని, ఎక్కడైనా లోపాలుంటే ఏపీఎంలపై చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. కాగా, మహిళా సంఘాల సభ్యులు సైతం మహిళా శక్తి కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, తమ అభిరుచికి తగిన యూనిట్లను ఎంచుకుని వ్యాపార దక్షత, వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుని లాభాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మొదటి విడత లబ్ధిదారులు విజయవంతంగా యూనిట్లను నడపగలిగితే, వారిని స్ఫూర్తిగా తీసుకుని మిగతా మహిళా సభ్యులు కూడా ఉత్సాహంగా ముందుకు వస్తారని అన్నారు. అందరూ మూస ధోరణిలో ఒకే రకమైన యూనిట్లను కాకుండా, మార్కెట్ డిమాండ్, తమతమ నైపుణ్య అభిరుచికి అనుగుణంగా యూనిట్లను ఎంచుకుని పూర్తి శక్తిసామర్థ్యాలతో నిర్వహించి ఆర్థిక పురోగతి సాధించాలని సూచించారు. అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్డీఓ సాయాగౌడ్, లీడ్ బ్యాంకు మేనేజర్ సి. అశోక్ చౌహాన్, పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి జగన్నాథ చారి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ సురేష్ కుమార్, ఫిషరీస్ ఏ.డీ రాజనర్సయ్య తదితరులు పాల్గొన్నారు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 13-07-2024

బిజెపి ఎల్ పి సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

హైదరాబాద్ తెలంగాణ సచివాలయంలో జరిగిన బిజెపి ఎల్ పి సమావేశంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ఈ నెల 24 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో బిజెపి ఎల్ పి ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి అధ్యక్షతన, సీనియర్ నాయకుడు రాజసింగ్ ఆధ్వర్యంలో బిజెపి తెలంగాణ శాసనసభ్యులు సమావేశమయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు, గ్యారంటీలు ఇచ్చి ఇప్పటివరకు ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ఉన్న కాంగ్రెస్ మొండి వైఖరిని అసెంబ్లీలో ప్రశ్నించే విధంగా సంసిద్ధులు కావాలని తీర్మానించారు. ఇప్పటివరకు బిజెపి ఎమ్మెల్యేల నియోజకవర్గలలో అభివృద్ధికి ఒక్కరూపాయి కూడా కేటాయించని రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ సర్కార్ ను అసెంబ్లీ సాక్షిగా నిలదిసే విధంగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో అని అన్నారు. అలాంటిది కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే జాబ్ క్యాలండర్ వేసి నియామకాలు చేపడతానని ఇప్పటివరకు జాబ్ క్యాలండర్ నియామకాల గురించి, రైతన్నలకు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.2 లక్షల వరకు రుణమాఫీ, ఎకరానికి రూ.15వేలు పెట్టుబడి సాయం, కౌలు రైతులకు రూ.15వేలు ఆర్థిక సాయం, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు ఆర్థిక సహకారం అందిస్తామని, రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇస్తామని శాసనసభ ఎన్నికల సమయంలో చెప్పి అధికారంలోకి వచ్చి 7 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ నిర్లక్ష్య వైఖరిని ప్రశ్నిచే విధంగా, రేవంత్ సర్కార్ ఎడునెలలలో చేసిన అవినీతి, గత ప్రభుత్వం కెసిఆర్ తో దోస్తిని బట్టబయలు చేసేవిధంగా సంసిద్ధులవుతున్నారని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో ప్రశ్నించే వారిపై నిర్బంధాలు, అక్రమ కేసులు, గాడి తప్పిన పోలీస్ వ్యవస్థ వంటి అంశాలు ప్రజా సమస్యలు అసెంబ్లీలో లేవనేత్తి రేవంత్ సర్కార్ ప్రజావ్యతిరేక విధానాలను ఎండాకట్టే విధంగా పలు అంశాల పై చర్చించారని ఎమ్మెల్యే ధన్పాల్ తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ భాధ్యతగా సహకరించాలి

తమ ఇంటి పరిసరాలను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎమ్మెల్యే కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగం గా కూకట్ పల్లి క్యాంపు కార్యాలయం దగ్గర కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు , కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ జిహెచ్ ఎంసి సిబ్బంది తో కలసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మన ఇంటి ఆవరణలో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉన్నచో ఆ నీరును తనిఖీ చేసి పారబోయాలని అన్నారు. ఆ నీటిలో దోమలు గుడ్లు పెట్టి గుడ్డు నుండి దోమగా రూపాంతరం చెందడానికి వారం రోజుల సమయం పడుతుంది. కాబట్టి ఈ వారం రోజుల లోపల ఆ దోమ యొక్క కాలా చక్రాన్ని మనం బ్రేక్ చేసి, దోమల ఉత్పత్తిని అరికట్టాలని అన్నారు. దోమ కాటు ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన సదస్సుకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని, అదేవిధంగా ఉదయం ప్రతి ఇంటికి వెళ్లి నీటి నిల్వలను తనిఖీ చేసే ఎంటమాలజీ సిబ్బందికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమం లో డి.సి. కృష్ణయ్య, సర్కిల్-24 ఎస్.డబ్ల్యూ యం. మోహన్ రెడ్డి, ఎ.యం.హెచ్.ఓ మమతా, ఎంటమాలాజీ ఏ.ఈ ఉశా తదితరులు పాల్గొన్నారు.

18 రోజుల శిశువును రూ.లక్షకు అమ్మేసిన కన్న తండ్రి

హైదరాబాద్ పాతబస్తీలో దారుణం చోటు చేసుకుంది. ఓ తండ్రి డబ్బు కోసం రోజుల వయసున్న కన్న కూతురినే వేరే వారికి విక్రయించాడు. ఈ ఘటన స్థానికంగా సంచలనం రేకెత్తించింది. నగరంలో పాతబస్తీ బండ్లగూడా పోలీస్ స్టేషన్ పరిధిలోని మొహమ్మద్ నగర్ ప్రాంతంలో అసిఫ్, అస్మా దంపతులు నివసిస్తున్నారు. అసిఫ్ తన భార్య అస్మాను బెదిరించి వారి 18 రోజుల పాపను అమ్మేందుకు సిద్ధమ య్యాడు. ఈ క్రమంలో కర్ణాటకకు చెందిన మినాల్ సాద్ అనే వ్యక్తికి రూ.లక్షకు చాంద్ సుల్తానా అనే మహిళ ద్వారా విక్రయించాడు.దీనిపై పాప తల్లి అస్మా బండ్లగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ ప్రారంభించారు.

భారతదేశంలోనే మొదటి వినూత్న ప్రయోగం గా ట్రాఫిక్ మార్షల్స్ నియామకం..

పోలీస్ శాఖకు వన్నెతెచ్చే విధంగా విధులు నిర్వర్తించాలి ట్రాఫిక్ మార్షల్ కు సూచన చేసిన సిపీ అవినాష్ మహంతి ఐపీఎస్....

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

పెరుగుతున్న వాహన రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణ కోసం సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్సిఎస్సి) సహకారంతో ట్రాఫిక్ నియంత్రణ కోసం, శిక్షణ అనంతరం విధుల్లోకి తీసుకునే కార్యక్రమాన్ని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి, ఐపీఎస్., సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డి. జోయల్ డేవిస్, ఐపీఎస్., ఎస్సీ ఎస్సీ ప్రతినిధులు రమేష్ ఖాజా, రాజేష్ సమక్షంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి, ఐపీఎస్., మాట్లాడుతూ.. క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా పనిచేసి పోలీస్ శాఖకు వన్నెతెచ్చే విధంగా విధులు నిర్వర్తించాలని ట్రాఫిక్ మార్షల్ కు సూచించారు. అనంతరం జాయింట్ సిపి ట్రాఫిక్ డి. జోయల్ డేవిస్, ఐపీఎస్., ట్రాఫిక్ మార్షల్స్ ను అభినందిస్తూ వారికి తగిన భరోసాను కల్పించారు. ట్రాఫిక్ మార్షల్స్ కి కంపెనీల సహకారంతో తగిన వేతనం చెల్లించడం జరుగుతుంది. వారు ట్రాఫిక్ నియంత్రణ, పూర్తిస్థాయి విధులు నిర్వర్తిస్తారని తెలిపారు. వారు ట్రాఫిక్ ఉల్లంఘనలపై తగిన విధంగా రిపోర్ట్ చేస్తారు. ఈ కార్యక్రమంలో రహేజా మైండ్ స్పేస్ డైరెక్టర్ శ్రావణ్ కుమార్, ట్రాఫిక్ అడిషనల్ డీసీపీలు శివకుమార్ వీరన్న, మాదాపూర్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసిపి బాలాజీ, శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి పి. నాగభూషణం, కూకట్పల్లి ట్రాఫిక్ ఏసిపి వెంకటయ్య, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు, ట్రాఫిక్ మార్షల్స్ తదితరులు పాల్గొన్నారు.

పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

అధికారులకు సూచనలు చేసిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పాఠశాలల్లో మౌలిక వసతులను పెంపొందించేందుకు చేపడుతున్న పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూడాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన వర్ని మండలం లోని శ్రీనగర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, సత్యనారాయణపురంలోని ప్రభుత్వ బాలికల జెడ్పి హైస్కూల్ ను సందర్శించారు. నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులతో పాటు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను పరిశీలించారు. తుది దశలో మిగిలి ఉన్న పనులను సైతం నాణ్యతతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ జరిగిందా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, పాఠశాల ఆవరణను చదును చేయించి మొరం వేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, డీఈఓ ఎన్. వీ. దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు టై, బెల్టులు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మగ్గిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మగ్గిడి గ్రామ వాస్తవ్యుడు కదురుగంటి భూమన్న టై, బెల్టులు అందజేసి దాతగా నిలిచారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో డి ఈ ఈ గా విధులు నిర్వర్తిస్తున్న భూమన్న తన వంతు బాధ్యతగా సహకారాన్ని అందిస్తూ రూ.12వేల విలువైన 300 టై, బెల్ట్ లు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం వారి సంక్షేమంతో పాటు ఉజ్వల భవిష్యత్తు కోసం ఈ విధంగా దాతలు ముందుకు రావడం హర్షనీయమని ప్రధానోపాధ్యాయురాలు హరిత అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నేటి సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదువుకొని లక్ష్యాల సాధన దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. దాతగా ముందుకు వచ్చి టై, బెల్టులు అందజేసిన భూమన్నకు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిత, సర్పంచ్ సుమలత నర్సయ్య, ఉపాధ్యాయులు గంగాధర్, సురేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి...

డ్రైనేజీ, రోడ్ల విస్తరణ, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలి

దోమల నివారణకు చర్యలు తీసుకోండి

ట్రాఫిక్ నియంత్రణకు ఏర్పాటు చేయండి

అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు, విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయండి..

కూకట్ పల్లి జోనల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేసిన కాంగ్రెస్ నేతలు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ నాయకులు పలువురు ప్రజాప్రతినిధులు జోనల్ కమిషనర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రధానంగా నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జోనల్ కమిషనర్ ను కోరారు. రోడ్లపై పడిన గుంతలను శరవేగంగా పూర్తి చేసి మరమ్మతులు చేపట్టాలని, రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్తా చెదారులతోపాటు మట్టి దిబ్బలు, ఇసుక కుప్పలను తొలగించాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఓపెన్ నాలాలలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు చెత్తాచెదాలను తొలగించి మలేరియా బాల్స్ వేయడంతోపాటు దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొందరు రోడ్డుకిరువైపులా అక్రమంగా ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని సర్వే చేసి వాటిని తొలగించి ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేయాలని జోనల్ కమిషనర్ కు సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నారు. రోడ్లకు అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు వేయాలని, అదేవిధంగా వీధిలైట్లు కూడా ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజా సమస్యలను పరిష్కరించడంలో సంబంధిత అధికారులను సమన్వయం చేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జోనల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులను సమన్వయం చేస్తూ వీలైనంత తొందరలో సమస్యల పరిష్కారం

కనుగొంటామని హామీ ఇచ్చినట్టు తెలిసింది. కార్యక్రమం లో పాల్గొన్న వారు బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మణ్, సీనియర్ నాయకులు కంటెస్టెంట్ కార్పొరేటర విట్టల్ రెడ్డి , రాఘవేంద్ర రావు, డివిజన్ ప్రెసిడెంట్ ,114 ప్రవీణ్ కుమార్, 115 కృష్ణ రాజ్ పుత్,117 సతీష్ గౌడ్, 116 మొయినుద్దీన్,118 కే రమేష్ కుమార్, 119 మహేష్ యాదవ్,120 మధు గౌడ్, 121 మేకల రమేష్ కుమార్ ,సీనియర్ మహిళా నాయకురాలు పుష్ప రెడ్డి, బీసీ సెల్ తూము సంతోష్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు సునీల్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడుకోలు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ నియోజకవర్గం సాలూర మండలంలోని హున్సా గ్రామంలో గల ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడుకోలు కార్యక్రమం నిర్వహించారు. హున్సా గ్రామ పాఠశాల నుండి బదిలిపై ఇతర పాఠశాలకు వెళ్తున్న సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నాగేష్, ఉపాధ్యాయులు అబ్దుల్ అతిఫ్, ఎల్.శంకర్, కె.వనిత లకు గ్రామస్తులు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనలు చెప్పి తమ సొంత పిల్లలుగా చూసినట్లుగా తెలిపారు. ఒకే పాఠశాలలో చదువులు చెప్పడంతో ఉపాధ్యాయులు గ్రామంలో యువతకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, ముఖ్యంగా విద్యార్థుల నుంచి ప్రేమానురాగాలు పొందిన నేపథ్యంలో ఒకేసారి బాగ్వాదేహానికి గురైయ్యారు. విద్యార్థులు మాత్రం తమ గురువులు బదిలీపై వెళ్లడంతో కన్నీరు పెట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మందర్నా రవి, మాజీ సర్పంచ్ గంగామణి గంగారాం, మాజీ ఎంపీటీసీలు శంకర్, శివకుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మురిగే శంకర్, ఈరాయప్ప మహరాజ్, మర్కల్ శివ పటేల్, షికారి నారాయణ, నాని, చెప్రే నాగనాథ్, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకొండి

జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు వినతి పత్రం..

బండి రమేష్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గంలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి శుక్రవారం జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా రమేష్ నియోజకవర్గంలో కొత్తగా చేపట్టబోయే పనులను ఇప్పటికే జరుగుతున్న పనులను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గాన్ని అభివృద్ధి కోసం కేటాయించిన రూ 10 కోట్ల నిధులను వివిధ పనుల కోసం కేటాయించినట్లు బండి రమేష్ వివరించారు. ఫతేనగర్ బాలానగర్ అల్లాపూర్ డివిజన్ల లో నాలాల పక్కన ఉన్న బస్తీల్లో వరద ముంపు ప్రమాదం పొంచి ఉన్నట్లు పేర్కొన్నారు. హాయ్ ప్రాంతాల్లో నాలాల్లో పూడిక తీయాల్సిన అవసరం ఉందన్నారు వర్షాకాలం సందర్భంగా గుర్రపు డెక్క తొలగింపు దోమల నిర్మూలన శానిటేషన్ పై దృష్టి సారించాలన్నారు. ఎర్రగడ్డ నుండి మోతి నగర్ వరకు రహదారిని విస్తరించాలని కెపిహెచ్బి కాలనీ 9వ ఫేస్ లో ఉన్న మున్సిపల్ స్థలంలో ఫంక్షన్ హాల్ ను నిర్మించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సదుపాయాలను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మూసాపేట పరిధిలోని చెరువుల కబ్జాలను నిరోధించి ప్రభుత్వ స్థలాలకు రక్షణ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తాము ప్రస్తావించిన సమస్యలన్నింటిపై కమిషనర్ సానుకూలంగా స్పందించడంపై బండి రమేష్ జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, మాజీ అధ్యక్షులు శేరిసతీష్ రెడ్డి, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు , పుష్ప రెడ్డి లక్ష్మయ్య, రాఘవేంద్ర, సునీల్ యాదవ్,తూము సంతోష్, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, కృష్ణ రాజ్ పుత్, మోయునుద్దీన్, సతీష్ గౌడ్ కుక్కల రమేష్, మధు గౌడ్ మేకల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల అపరిశుభ్రత వల్లనే సీజనల్ వ్యాధులు

నగర మేయర్ దండు నీతూ కిరణ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పరిసరాల అపరిశుభ్రత కారణంగానే సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు. నగరంలోని 14వ దివిజన్ డెయిరీ ఫామ్ ప్రాంతంలో ఇటీవలే డెంగ్యూ వ్యాధి బారిన పడిన కుటుంబాన్ని మేయర్, డిప్యుటి మేయర్, మున్సిపల్ కమీషనర్, డిప్యుటి కమీషనర్ పరమర్శించారు. ఇందులో భాగంగానే ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో బాగంగా 14వ దివిజన్ డైరీ ఫామ్ ప్రాంతంలో పర్యటించి ప్రజలకు సీసనల్ వ్యాదుల వ్యాప్తి, వర్షకాలంలో సంభవించే విష జ్వరాలపై అవగాహన కల్పించారు. సీసనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు చుట్టు పరిసరాలను శుభంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంట్లో, ఇంటి చుట్టు పక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. డెంగ్యూ వ్యాది శుభ్రమైన నీటిలో పెరిగే దోమ కాటు వల్ల వస్తుందని, కావున ప్రజలు ఎక్కువ రోజులు నీరు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభం చేసుకోవాలని తెలిపారు. ఎవరైనా వ్యాధుల బారిన పడినట్లైతే స్థానిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేసి మందులు అందించటం జరుగుతుందని అన్నారు. మున్సిపల్ కార్యాలయ పరిధిలో తీసుకోవలసిన అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమములో మేయర్ తో పాటు డిప్యుటి మేయర్ ఇద్రీస్ ఖాన్, మున్సిపల్ కమీషనర్ మంద మకరంద్, డిప్యుటి కమీషనర్ రాజేంద్ర కుమార్, అర్సపల్లి ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి సామ్రాట్, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 13-07-2024

ప్రమాదశాత్తు ఉరిపడి బాలుని మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఇంట్లో ఆటకపైనుండి ప్రమాదవశాత్తు పడి ఉయ్యాల కట్టిన చీరకు ఉరిపడి ఓ14 ఏండ్ల బాలుడు మృతిచెందిన ఘటన ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన టేకులపల్లి వినోద్ 14ఏండ్ల కుమారుడు టేకులపల్లి నవదీప్ గురువారం సాయంత్రం ఇంట్లో అటకపైనున్న సామాన్లు సర్దెందుకు అటకపైకి చీర సాయంతో ఎక్కగా ప్రమాదవశాత్తు జారిపడి అదే చీరకు ఉరి పడడంతో అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు అక్కడే ఉన్న నవదీప్ తల్లి చూసి హుటాహుటిన నిజామాబాద్ పట్టణంలోని ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరీక్షించి ఆ బాలుడు మృతి చెందినట్లు నిర్ధారించారని తెలిపారు. ఈఘటనపై బాలుని తండ్రి టేకులపల్లి వినోద్ కుమార్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపారు పోస్టుమార్టం నిమిత్తం బాలుని శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చొరవతో బస్సు సర్వీస్ పునరుద్ధరణ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

గతంలో ఇబ్రహీంపట్నం నుండి అనాజ్ పూర్ గ్రామం మీదుగా హయత్ నగర్ వరకు బస్ సర్వీస్ సౌకర్యం ఉండగా ఈ దారిలో రోడ్డు మరమ్మత్తుల కారణంగా బస్సు సర్వీసు సౌకర్యాన్ని ఆర్టీసీ అధికారులు నిలిపివేయడం జరిగింది. ఇటీవల ఈ విషయంపై అనాజ్ పూర్ గ్రామ పెద్దలు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి ఇబ్రహీంపట్నం డిపో అధికారులతో మాట్లాడి బస్సు సర్వీసును పునరుద్ధరించడం జరిగింది. కాగా శుక్రవారం అనాజ్ పూర్ గ్రామం నుండి బస్సు సర్వీస్ నెంబర్ 422 ఇబ్రహీంపట్నం డిపో నుండి పోల్కంపల్లి అనాజ్ పూర్ అబ్దుల్లాపూర్మెట్ మీదుగా హయత్ నగర్ కు బస్సు సర్వీసును ఇబ్రహీంపట్నం డిపో అధికారులు అనాజ్ పూర్ గ్రామస్తులతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా బస్సు సర్వీసును పునరుద్ధరించేందుకు చొరవ చూపిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి, ఇబ్రహీంపట్నం డిపో అధికారులకు అనాజ్ పూర్ గ్రామస్తులు,రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్మన్ పుంజాల అలేఖ్య వినయ్ కుమార్‌కి శుభాకాంక్షలు

తెలియజేసిన తెల్ల హరికృష్ణ, బాశెట్టి నర్సింగరావు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్మన్ గా శుక్రవారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు రవీంద్రభారతిలో బాధ్యతలను స్వీకరించిన డాక్టర్ పుంజాల అలేఖ్య వినయ్ కుమార్ నీ రవీంద్ర భారతిలోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చా న్ని అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బిసి జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, తెలంగాణ రాష్ట్ర బీసీ వికాస్ సమితి, రాష్ట్ర అధ్యక్షులు బాశెట్టి నర్సింగరావు, అశోక్ చారి, జోరాపురి అశోక్, సురేష్, చంద్రశేఖర్, వేణు, రాహుల్, శ్రీకాంత్, కుమార్, మహేష్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది..

హయత్ నగర్ డివిజన్ అభివృద్ధికి సహకరించండి

జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట కు హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి విజ్ఞప్తి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

జిహెచ్ఎంసి కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆమ్రపాలి కాట (ఐఏఎస్) ను హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన హయత్ నగర్ డివిజన్ నగర శివారు ప్రాంతమని, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నదని, నూతనంగా చాలా కాలనీలు ఏర్పడుతున్నాయని, దీంతో కాలనీవాసులకు కనీస మౌలిక వసతులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, హయత్ నగర్ డివిజన్ అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యత కల్పించాలని కమిషనర్ ఆమ్రపాలి కాటాకు ఇచ్చిన వినతి పత్రంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

థియేటర్‌లో యువకుడిపై కత్తులతో దాడి...

అమ్మాయి కోసమేనని అనుమానం

పోలీసుల అదుపులో నిందితుడు

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో యువకుడిపై కత్తులతో దాడి కలకలం రేపింది. ఈ ఘటన వర్ధన్నపేట పట్టణంలోని భారతీయ థియేటర్ (ఎస్వీఎస్ సినిమాస్)లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన కళ్లెం విజయ్ (20), ఇల్లందకు చెందిన గుర్రం రాజ్ కుమార్ శుక్రవారం ఈవినింగ్ షో చూడానికి భారతీయ థియేటర్ కు వచ్చారు. ఈ క్రమంలో ఇల్లంద గ్రామానికి చెందిన వ్యక్తి వీరిపై కత్తితో దాడి చేశాడు. ఈ క్రమంలో విజయ్ కి తీవ్రగాయాలు కాగా.. రాజ్ కుమార్ కు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో వారిని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. ఈ ఘటనకు ప్రేమ విషయం కారణంగా తెలుస్తోంది. ఏసీపీ అంబటి నర్సయ్య, సీఐ సూర్యప్రకాశ్, ఎస్సైలు ప్రవీణ్ కుమార్, రాజు ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. దాడి వివరాలను తెలుసుకున్నారు. ఇదిలా ఉంటే నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. దీంతోపాటు థియేటర్ ను ప్రస్తుతం పోలీసులు తమ స్వాధీనంలోకి తీసుకున్నారు.

నిరుపేద కుటుంబానికి పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక చేయూత

టైమ్స్ఆఫ్ వార్త-రాయపర్తి:

రాయపర్తి మండలం మైలారం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఓరుగంటి సారయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా... ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబానికి రూ.10,000 వేల ఆర్థిక సాయం అందించారు. నిరుపేదల పాలిట పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్నా అంటే నేనున్నానని, నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ తన ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, ప్రజలే ప్రాణం అంటూ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ, నేనున్నాను అంటూ ఏ కార్యక్రమానికైనా పేదలకు తన చేతుల మీదుగా సాయం చేస్తూ, తన ఫౌండేషన్ ద్వారా అనేక కుటుంబాలలో, పేదల జీవితాలలో వెలుగులు నింపుతున్న మంచి మనిషి ఎస్ఆర్ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అని గ్రామ పెద్దలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిల్లా వెంకట్ రెడ్డి, లేతాకుల సుధాకర్ రెడ్డి, సామాజిక కార్యకర్త కిరణ్ కుమార్ రెడ్డి, ఉలెంగళ్ల యాదగిరి, గడిపెల్లి రాముల, మహేందర్ రెడ్డి, గడిపెల్లి మల్లయ్య, యాకయ్య, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్.పి.సి కంపెనీ సీఈఓ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోండి

ఏపిఎం కే సంతోష్ కుమార్

టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ

కిన్నెరసాని ఉమెన్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సంస్థలో సీఈవో గా పనిచేయడానికి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల ఏపిఎం కె సంతోష్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. జిల్లా పిడి, డిఆర్డిఓ, ఆదేశాల మేరకు కిన్నెరసాని ఉమెన్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ లో ఎఫ్.పి.సి చంద్రుగొండ మండలం నందు పనిచేయడం కొరకు కంపెనీ సీఈఓ ఉద్యోగానికి ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసే అభ్యర్థుల అర్హతలు అగ్రికల్చర్ నందు డిగ్రీ పూర్తి చేసి ఉండాలన్నారు, అగ్రికల్చర్ లో మార్కెటింగ్ అనుభవం కలిగి ఉండాలి, అగ్రికల్చర్ బి బి ఏ కలిగి ఉండాలి, కంప్యూటర్ పై పరిజ్ఞానం కలిగి ఉండాలి, కనీసం క్షేత్రస్థాయిలో ఒక సంవత్సరం అనుభవం కలిగి ఉండాలన్నారు. వీటన్నిటిని తీసుకొని మండల కేంద్రంలోని మహాలక్ష్మి మండల సమైక్య కార్యాలయం నందు 17-7-2024 మధ్యాహ్నం రెండు గంటల లోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన అభ్యర్థులందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

కారు దిగిన మరో ఎంఎల్ఎ

(మొదటి పేజీ తరువాయి)..

సిఎం రేవంత్ రెడ్డి మరో పదేళ్లు అధికారంలో ఉంటారు: ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్



సిఎం రేవంత్ రెడ్డి మరో పదేళ్లు అధికారంలో ఉంటారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి యువకుడు, తెలివైన వారని ఆయన ప్రశంసలు కురిపించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరుతున్నానని ఆయన చెప్పారు. ఎవరెవరు పార్టీ మారుతారన్న దానిపై స్పష్టత లేదని, తాను మాత్రం ఒంటరిగానే చేరుతున్నానని ఆయన పేర్కొనారు. రూలింగ్ పార్టీలో ఉంటే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ నాయకత్వంలో కొంత అభివృద్ధి చేసుకున్నామన్నారు. ఎవరిపై బురద జల్లేది లేదన్నారు. భయభ్రాంతులకు గురి చేసి పార్టీలో జాయిన్ చేసుకుంటున్నారన్న కెటిఆర్ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ స్పందిస్తూ బెదిరించడానికి తామేమి చిన్నపిల్లలం కాదన్నారు. తమపై ఎవరి ఒత్తిడి లేదని, ఇష్ట ప్రకారమే కాంగ్రెస్‌లోకి వెళుతున్నామని ఆయన స్పష్టం చేశారు. సిఎం రేవంత్ రెడ్డికి స్పష్టమైన మెజారిటీ ఉందన్నారు. చంద్రబాబు తన రాజకీయ గురువు అని ఆయన పేర్కొన్నారు.

విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి నింపాలి

ప్రధానోపాధ్యాయులు విజయ

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

విద్యార్థుల్లో చదువుతో పాటు, క్రీడా స్ఫూర్తిని నింపాలని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు విజయ పిలుపునిచ్చారు. శుక్రవారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కృష్ణ (సాంఘిక శాస్త్రం) సుజాత (బయో సైన్స్) ఇరువురు ఉపాధ్యాయులు సుమారు పదివేల విలువగల క్రీడా సామాగ్రిని విద్యార్థులకు అందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడా స్ఫూర్తితో మానసికంగా శారీరకంగా దృఢత్వాన్ని కలిగి ఉంటారని పిల్లల్లో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలిగి తీసే విధంగా ఉండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఈటి భవాని, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యా బోధనతోనే ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు

మండల నోడల్ అధికారి రాపాక సదానందం

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

ఉత్తమ విద్య బోధనతోనే ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని మండల్ నోడల్ అధికారి వర్ధన్నపేట ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు రాపాక సదానందం అన్నారు. మండలంలోని దమ్మన్నపేట ప్రాథమిక పాఠశాలలో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి, ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శుక్రవారం దమ్మన్నపేట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండ రమేష్ అధ్యక్షతన వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సదానందం పాల్గొని బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునీలను ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. నూతనంగా బదిలీపై పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలుకుతూ సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సదానందం మాట్లాడుతూ... ఉపాధ్యాయులు ఏ పాఠశాలకు వెళ్లిన సమయపాలన పాటిస్తూ, అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు. ఉత్తమ విద్య బోధనతోనే ఉపాధ్యాయులు ప్రత్యేక గుర్తింపు పొందుతారని, పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యావతి, శ్రీనివాసచార్యులు, అరణజ్యోతి, సుదయ్, శ్రీనివాస్, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

20,862 పాలిటెక్నిక్ డిప్లామా సీట్లు భర్తీ

రాష్ట్రంలో పాలిటెక్నిక్ డిప్లామా తుది విడత సీట్ల కేటాయింపు ప్రక్రియ పూర్తయింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 114 కళాశాలల్లో 20,862 పాలిటెక్నిక్ డిప్లామా సీట్లు కేటాయించారు. తుది విడత సీట్ల కేటాయింపు తర్వాత 8,748 సీట్లు ఖాళీగా మిగిలాయి. రాష్ట్రంలోని 57 ప్రభుత్వ కాలేజీలలో 11,461 (83.7 శాతం) సీట్లు భర్తీ కాగా, 57 ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో 15,918(59.05 శాతం) సీట్లు భర్తీ అయ్యాయి. ఇడబ్లూఎస్ కోటా కింద 648 సీట్లు కేటాయించారు. సీట్లు పొందిన అభ్యర్థులు ఈ నెల 15వ తేదీ వరకు ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడంతో పాటు ఈ నెల 16లోగా సీట్లు పొందిన కళాశాలలో తమ ఒరిజినల్ టిసి, మిగతా జిరాక్స్ సర్టిఫికెట్ల సెట్లు సమర్పించి రిపోర్టు చేయాలి. ఈనెల 15, 16 తేదీలలో పాలిటెక్నిక్ కళాశాలల్లో ఒరియెంటేషన్ తరగతులు ప్రారంభమవుతాయని, ఈ నెల 18 నుంచి తరగతులు ప్రారంభం కానున్నట్లు టిజి పాలిసెట్ ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన తెలిపారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066